ప్రజాశక్తి

సోమవారం 25 నవంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఫీజు చెల్లించలేదని

హాల్ టిక్కెట్లు నిరాకరిస్తే చర్యలు

కలెక్టర్ తమీమ్ అన్సారియా

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి- ఒంగోలు

ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యల కారణంగా ఏ విద్యార్థికి హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతులు లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కాకుండా నిరోధించడం చేయరాదని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారీయా తెలిపారు.ఫీజు చెల్లించలేదని కాలేజీని నుంచి పంపించేశారు అనే శీర్షికతో శుక్రవారం ప్రజాశక్తి దిన ప్రతికలో ప్రచురితమైన వార్తకు ఆమె స్పందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిగ్రీ, ఇంటర్మీడియట్ కళాశాలల విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు నిరాకరించడం, తరగతులు లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కాకుండా నిరోధిస్తే సంబంధిత కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫీజు చెల్లించని కారణంగా కొన్ని డిగ్రీ, ఇంటర్ కళాశాలల ప్రిన్సిపల్స్ విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వక పోవడం, పరీక్షలు రాయనీయడం లేదని తమ దష్టికి వచ్చిందన్నారు. విద్యార్థుల సర్టిఫికెట్లను హోల్ట్ చేయకూడదని ప్రభుత్వం గ్రైడెన్స్ ఇచ్చినట్లు తెలిపారు. ఏదైనా కళాశాలల ప్రిన్సిపల్ విద్యార్థుల సర్టిఫికెట్లను హోల్డ్ చేస్తే సంబంధిత కళాశాలను బ్లాక్‌లిస్టులో పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ఫీజును కళాశాలల అకౌంట్లలోకి జమ చేస్తామని జీవో ఇచ్చినట్లు తెలిపారు. కళాశాలలకు రావాల్సిన ఫీజు బకాయిలు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఏ కళాశాలలోనూ విద్యార్థులను ఎలాంటి ఇబ్బందులు గురిచేయవద్దని ఆమె తెలిపారు.

ఉత్సాహంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు

- జిల్లా నలుమూలల నుంచి వెయ్యిమంది ఉపాధ్యాయులు హాజరు
- 50 ఏళ్ల యుటిఎఫ్ ఉద్యమకారులకు ఘనసన్మానాలు
- ప్రభుత్వం అండగా ఉంటుందన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

మాట్లాడుతున్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) స్వర్ణోత్సవాలు ఒంగోలులో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు నిర్వస్తున్న ఈ మహాసభలు ప్రారంభం రోజునే ఉత్సాహపూరితంగా మొదలయ్యాయి. యుటిఎఫ్ ఆవిర్భవించి 50 ఏళ్లుపూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ మహాసభలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఎంతో ఘనచరిత్ర ఉన్న యుటిఎఫ్ ఈ సభలను కూడా అదే స్ఫూర్తితో నిర్వహిస్తుంది. జిల్లా నలుమూలల నుంచి ఉపాధ్యాయులు ▶ 3లో

మొసలి కన్నీరు కార్చుతున్న జగన్

మంత్రి డాక్టర్ స్వామి 5లో

కూలిన ఛానల్ అక్విడాట్‌ను పరిశీలిస్తున్న అధికారులు

కూలిన వెల్లటూరు ఛానల్ అక్విడాట్ 7లో

26న మహాధర్నాను జయప్రదం చేయాలి

సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు 8లో

ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలి

నగరాభివృద్ధి కమిటీ, పౌరసంఘాల సమాఖ్య రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

మాట్లాడుతున్న ఎవి. పుల్లారావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ట్రూఅప్ ఛార్జీలు, విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని ఒంగోలు నగరాభివద్ది కమిటీ, పౌరసంఘాల సమాఖ్య రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. విద్యుత్ స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్ ఛార్జీలు అనే అంశంపై ఒంగోలు నగరాభివద్ది కమిటీ పౌర సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఎల్‌బిజి భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఒంగోలు నగరాభివద్ది కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2022-23, 2023-24 సంవత్సరాలకు ట్రూ ఆఫ్ ఛార్జీలు భారం రూ.11.820 కోట్లు ప్రజలపై వేస్తున్నట్లు తెలిపారు. వీటిని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను బహిష్కరించాలని, భారాలు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. పౌర సంఘాల సమైక్య కన్వీనర్ జి. రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పంపిణీ సంస్థల అసమర్థ విధానాలు, అవినీతి, బడా సంస్థలకు అదనపు చెల్లింపు, ప్రభుత్వ థర్మల్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేత కారణంగా అధిక రేట్లతో బహిరంగ మార్కెట్ విద్యుత్తును కొనుగోలు చేయడం వల్లే నష్టాలు వస్తున్నట్లు తెలిపారు. వీటిని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు .కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణను మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం వల్ల విద్యుత్ స్మార్ట్ మీటర్ల భారాలు ప్రజలపై పడుతున్నాయన్నారు. అదానీ కంపెనీతో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ట్రూఆఫ్ ▶ 3లో

మాట్లాడుతున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

సెకీపై బాలినేని సంతకం చేశారు

- రాజకీయంగా ఎదిగేందుకు దిగజారుతావా..!
- వైసిపి పార్లమెంట్ కన్వీనర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ధ్వజం

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

వైసిపి ప్రభుత్వం హయాంలో సెకితో జరిగిన విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తప్పుగా మాట్లాడటం విడ్డూరంగా ఉందని వైసిపి పార్లమెంట్ కన్వీనర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి ధ్వజమెత్తారు. వైసిపి జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరినో మెప్పించేందుకు, రాజకీయంగా పదవులు పొందేందుకు బాలినేని శ్రీనివాసరెడ్డి ఇలా మాట్లాడటం సరికాదన్నారు. చంద్రబాబు హయాంలో యూనిట్ విద్యుత్ రూ.4.50 పైసలకు ఒప్పందం జరిగినట్లు తెలిపారు. బాలినేని విద్యుత్ శాఖామంత్రిగా ఉన్న సమయంలో సిఎం జగన్ నేతృత్వంలో యూనిట్ రూ.2.90 పైసలకు ▶ 3లో

పాఠశాలకు అందజేసిన మైక్ సెట్

పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ

ప్రజాశక్తి-సిఎస్‌పురం

పామూరుకు చెందిన నటుకుల వినోద్‌కుమార్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సన్నిహితులు అరియారం రామారావు తండ్రి తిరుపతయ్య మండలంలోని పెద్ద రాజుపాలెం ఉన్నత పాఠశాలకు రూ.30 వేల విలువ చేసే అహుజా కంపెనీ మైక్‌సెట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు దాతలను అభినందించారు.

ప్రతిక ప్రకటన

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి -కం - మోటర్ యాక్సిడెంట్ క్లెయిమ్ ట్రిబునల్- ఒంగోలు

MV.O.P No:- 146/2022

షేక్ మీరావలి ......పిటిషనర్

Vs

షేక్ చాంద్ భాషా మరియు ఇద్దరు...రేస్పాండేంట్స్

To

R1). షేక్ చాంద్ భాషా తండ్రి సుభాని, పాటిమీద బజార్, మార్టూరు విలేజ్ మరియు మండలం.

R2). గల్లా ఎలీషా S/o అంజయ్య అంబేద్కర్ నగర్, మార్టూరు.

పై MVOP నందు శ్రీయుత కోర్టు వారి నుండి మీకిరువురికి ఎన్నిసార్లు నోటీసులు పంపినగాని తీసుకొని ఉండలేదు. కావున తేదీ : 26-11-2024న మీరు గాని మీ తరుపున ఈ వకీలు గారు గాని వాయిదాకి హాజరు కావలేనని లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయుదును ఈ పై పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
షేక్ కరీముల్లా
అడ్వకేట్, ఒంగోలు
సెల్ : 9182103901.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No : 74/2023

IN

OS No : 505/2018

పోతినేని వెంకటేశ్వర్లు .. డిక్రీహోల్డర్

మరియు

చంద్ర మోహనరావు .... జడ్జిమెంట్ డేటార్

To

చంద్ర మోహనరావు, S/o వెంకటస్వామి, డోర్ నెం.7-228(1), 8 లైను, సుజాతనగర్, ఒంగోలు పట్టణం, ప్రకాశం జిల్లా,

పై నెంబర్ EPలో DHR మీపై డిక్రీ పైకము వసూలు నిమిత్తం మీ ఆస్తి ని వేలం చేయుటకు గాను CPC లోని Order 21 రూల్ 64 మరియు 66 ప్రకారం వేలం నోటీసులు పంపినను జారీ కానందున కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా వేలం నోటీస్‌కు ఆర్డరు వేసి యున్నారు. కావున పై తెలిపిన కోర్టులో తే 29-11-2024 దిన ఉదయం 10.30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో స్వయంగా గాని లేదా గాని వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను లేనియెడల మీ పరోక్షంలో విచారించి తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
సి.శివకుమార్
DHR తరపు న్యాయవాది
ఒంగోలు
సెల్ : 9985872659

CHANGE OF DATE OF BIRTH

SHAIK HASEENA W/o Khadar Basha.M Aged 35 years, Muslim, House-wife, Permanent Residence of H.No. 8-17-127/52/6A, Pamulapalli Road, Giddalur Village, Giddalur Mandal, Prakasam District, Andhra Pradesh, State PIN.523 357. I have changed my Date of Birth from **29-01-1989** (old) to **04-06-1989** (New) Vide affidavit Dated 22-11-2024.Sworn before PARADESI NIRANJAN KUMAR, Notary & Advocate, Giddalur.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 240/2022

Between :

రాయల జయమ్మ ....వాది

Vs

మట్టుపల్లి దేవిడ్ ...... ప్రతివాది

To

మట్టుపల్లి దేవిడ్ తండ్రి కోటయ్య, ఫైనాన్స్ వ్యాపారం, సంతమాగులూరు గ్రామము, మరియు పోస్టు, సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో ప్రతి వాదియైన మీరు ఇందును గూర్చి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమనులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచు న్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా సమనులు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనను అభ్యంతరములు ఉన్నయెడల 10-12-2024 వ తేది ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీల్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని ఇందుమూ లకముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు//

అద్దంకి :

తేది : 23-11-2024

ఇట్లు
పంచాగ్నుల రమేష్
అడ్వకేట్,
అద్దంకి బాపట్ల జిల్లా
సెల్ : 9948788290

అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No : 55/2015

అడుగుల అనసూర్యమ్మ .... వాది

Vs

అద్దంకి బ్రహ్మానందం వగైరాలు .... ప్రతివాదులు

NOTICE

To

R5) : సర్వపల్లి శకుంతల భర్త వెంకటాచారి ఒంగోలు

R7): సిరిపోతుల అనురాధ, అమ్మనబ్రోలు గ్రామం, ప్రస్తుతం పామూరు, ప్రకాశం జిల్లా

వాది పై దావాలో చనిపోయిన 1వ ప్రతివాది అద్దంకి బ్రహ్మానందం గారికి మిమ్ములను వారసులుగా చేర్చమని కోరుచూ I.A. 1043/2020 నంబరన పిటీషను దాఖలు చేసినది. సదరు1వ ప్రతివాది అద్దంకి బ్రహ్మానందం పై ఉన్న ఎబేట్మెంట్ ఉత్తర్వులు రద్దు చేయమని కోరుచూ I.A. 1042/2020 నంబర్‌ను పిటిషను దాఖలు చేసినది. సదరు ఏబేట్మెంట్ ఉత్తర్వులు రద్దు చేయమని కోరుటలో జరిగిన ఆలస్యమును క్షమించమని కోరుచూ I.A.1041/2020 నెంబరు పిటిషను దాఖలు చేసినది. పై నెంబరు పిటిషన్లలో మీ నోటీసు నిమిత్తం తేది:04-12-2024కి వాయిదా వేయ బడినది. కావున మీరు పై తేదిన పై కోర్టు ఎదుట ఉదయం 10.30ని.లకు హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పిటిషన్లు మీపరోక్ష మందు తీర్మానంకాగలవు.

ఇట్లు
వెలగపూడి సుబ్రహ్మణ్యం
వాది తరుపు న్యాయవాది

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No: 68/2022

Between :

తొట్టెంపూడి యేసుదాసు ......వాది

Vs

మట్టుపల్లి దేవిడ్ .... ప్రతివాది

To

మట్టుపల్లి దేవిడ్ తండ్రి కోటయ్య, ఫైనాన్స్ వ్యాపారం, సంతమాగులూరు గ్రామము, మరియు పోస్టు, సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు దావాను వాది దావా పరివారములు నిమిత్తం దాఖలు చేసి ఉన్నారు.సదరు దావాలో ప్రతి వాది అయిన మీరు సదరు దావాలో దావా సమనులు అటులనే సదరు దావాతోపాటు దాఖలు చేసుకోబడిన I.A.No:298/2022 నంబరు నందు చూపబడిన షెడ్యూల్ దాఖలా ఆస్తిని అటాచ్మెంట్ బిఫోర్ జడ్జిమెంట్ ఉత్తర్వులు కోరుచూ దాఖలు చేయబడిన పిటిషను ను నందు ORDER 38 RULE 5 C.P.C ప్రకారం పంపిన నోటీసును తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టు వారు మీకు దావా సమను మరియు పిటిషన్ తాలూకు నోటీసు జారీ చేయు నిమిత్తం 11-12-2024వ తేదీకి వాయిదా వేసి ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచావలసినదిగా ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేది న ఉదయం 10.30ని.లకు పైతెలిపిన కోర్టులో స్వయముగా గాని, వకీల్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున పై కేసులు విచారించి తీర్మానించబడునని తెలుసుకోనేది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు//

అద్దంకి

తేది : 23-11-2024

ఇట్లు
పంచాగ్నుల రమేష్
అడ్వకేట్
అద్దంకి, బాపట్ల జిల్లా
సెల్ : 9948788290

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No : 747/2023

బ్యాంక్ ఆఫ్ బరోడా (విజయ బ్యాంక్) రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, బేస్తవారిపేట బ్రాంచి .. వాది

వర్సస్

1) నరాల పిచ్చి చెన్నారెడ్డి
2) నరాల భరత్ క్రిష్ణారెడ్డి .. ప్రతివాదులు

To

1వ ప్రతివాది చిరునామా

నరాల పిచ్చి చెన్నారెడ్డి తండ్రి నరాల భరత్ క్రిష్ణారెడ్డి, హిందూ, వయస్సు సుమారు 58 సం.లు, వ్యవసాయం, నివాసం 7-26, రామాలయం వీధి, మోహిద్దీన్‌పురం గ్రామం, అర్ధవీడు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పిన్ 523336.

2వ ప్రతివాది చిరునామా

నరాల భరత్ క్రిష్ణారెడ్డి తండ్రి నరాల పిచ్చి చెన్నారెడ్డి, హిందూ, వయస్సు సుమారు 34 సం.లు, వ్యవసాయం, నివాసం 7-26, రామాలయం వీధి, మోహిద్దీన్‌పురం గ్రామం, అర్ధవీడు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పిన్ 523336.

పై నెంబరు దావాలోని వాది దావా ప్లయింటు పరిహారం రాగోరే మీ వగైరాల పై దావా ను దాఖలు చేసినందున సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 13-12-2024వ తేది యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం.10:30 ని.లకు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై, మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు దావా విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : గిద్దలూరు

తేదీ : 24-11-2024

ఇట్లు
శ్రీ పురాణం సుబ్రహ్మణ్యం,
శ్రీ తురగా ఈశ్వర అంజనీ కుమార్
వాదిపరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No: 222/2022

Between :

అల్లడి పెద్దారావు @ పెద్దన్న ...వాది

Vs

మట్టుపల్లి దేవిడ్ ..... ప్రతివాది

To

మట్టుపల్లి దేవిడ్ తండ్రి కోటయ్య, ఫైనాన్స్ వ్యాపారం, సంతమాగులూరు గ్రామము, మరియు పోస్టు, సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు దావాను వాది దావా పరివారములు నిమిత్తం దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో ప్రతి వాదియైన మీరు ఇందును గూర్చి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమనులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచు న్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా సమనులు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనను అభ్యంతరములు ఉన్నయెడల 10-12-2024 వ తేది ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీల్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని ఇందుమూల కముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు//

అద్దంకి :

తేది : 23-11-2024

ఇట్లు
పంచాగ్నుల రమేష్
అడ్వకేట్,
అద్దంకి బాపట్ల జిల్లా
సెల్ : 9948788290

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No : 847/2021

in

O.S. No: 526/2021

అనుముల వెంకట రమణ .. పిటిషనరు/వాది

వర్సస్

అన్నా శివయ్య చనిపోతే ఆయన వారసులు
భార్య 1) అన్నా సుజాత
కుమార్తెలు 2) మోదాల లక్ష్మీ ప్రసన్న
3) శివాపురం మౌనిక
..రెస్పాండెంట్లు /ప్రతివాదులు

To

2వ రెస్పాండెంటు/2వ ప్రతివాది చిరునామా:

మోదాల లక్ష్మీప్రసన్న భర్త మల్లిఖార్జున, హిందూ, గృహిణి, వయస్సు సుమారు 28 సం.లు, R/o 2వ ఫ్లోర్, ఫ్లాట్ నెం.ఎ-209, సప్తగిరి అపార్ట్మెంట్స్, సోరన్ హౌస్, వార్తూర్ విలేజ్ మరియు పోస్ట్, బెంగుళూరు సౌత్ - 560087, కర్ణాటక రాష్ట్రం(Elder daughter of the deceased) ప్రస్తుత నివాసం : క్రిష్ణంశెట్టిపల్లె గ్రామం మరియు పోస్ట్, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా,ఆంధ్రప్రదేశ్.

3వ రెస్పాండెంటు/3వ ప్రతివాది చిరునామా:

శివాపురం మౌనిక భర్త కిరణ్ కుమార్, హిందు, గృహిణి, వయస్సు సుమారు 26 సం.లు, 999-ఎ, అల్విన్ కాలనీ, ఫేజ్1, సరస్వతి శిశు మందిర్ దగ్గర, కూకట్ పల్లి పోస్ట్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం - 500072 (Younger daughter of the deceased) ప్రస్తుత నివాసం: క్రిష్ణంశెట్టిపల్లె గ్రామం మరియు పోస్ట్, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్ లోని పిటిషనరు/వాది మీ పై Attachment Before Judgement (హోలు జప్తు) కోరుచూ హోలుజప్తి పిటిషన్ ను పై కోర్టు నందు దాఖలు చేసియున్నాడు. సదరు పిటిషన్ పై మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు వాయిదా 03-12-2024 వ తేది పై కోర్టులో యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం.10:30 ని.లకు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం: గిద్దలూరు

తేదీ: 24-11-2024

ఇట్లు
శ్రీ తురగా ఈశ్వర అంజనీ కుమార్,
పిటిషనరు/వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No : 764/2023

బ్యాంక్ ఆఫ్ బరోడా (విజయ బ్యాంక్) రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, బేస్తవారిపేట బ్రాంచి .. వాది

వర్సస్

1) సర్వబోయిన వెంకటస్వామి
2) సర్వబోయిన శ్రీనివాసులు
3) జక్కుల రంగమోహన్ ..ప్రతివాదులు

To

1వ ప్రతివాది చిరునామా

సర్వబోయిన వెంకటస్వామి తండ్రి వెంకటయ్య, హిందూ, వయస్సు సుమారు 63 సం.లు, వ్యవసాయం, డో.నెం. 6-45, కొత్తమల్లాపురం గ్రామం, పిటికాయగుళ్ళ పోస్టు, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

3వ ప్రతివాది చిరునామా

జక్కుల రంగమోహన్ తండ్రి రంగయ్య, హిందూ, వయస్సు సుమారు 39 సం.లు, వ్యవసాయం, డో నెం. 2-64ఈ, యస్‌సి కాలనీ, పాపాయపల్లె గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలోని వాది దావా ప్లయింటు పరిహారం రాగోరే మీ వగైరాల పై దావా ను దాఖలు చేసినందున సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 11-12-2024వ తేది యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం.10:30 ని.లకు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై, మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు దావా విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : గిద్దలూరు

తేదీ : 24-11-2024

ఇట్లు
శ్రీ పురాణం సుబ్రహ్మణ్యం,
శ్రీ తురగా ఈశ్వర అంజనీ కుమార్
వాదిపరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 235/2023

Between:

పాతూరి శ్రీలత ...... వాది

Vs

బందారు వీరాంజనేయులు మరియు ఇరువురు ......ప్రతివాదులు

To

1) బందారు పవన్ కుమార్ తండ్రి వీరాంజనేయులు (2వ ప్రతివాది)
2) బందారు అను తండ్రి వీరాంజనేయులు,(3వ ప్రతివాది)
2 & 3 ప్రతివాదులు R/o డోర్ నెంబర్ 2-63 మేదరమెట్ల (గ్రామం) మరియు (పోస్టు), కొరిశపాడు (మండలం), బాపట్ల(జిల్లా)

పై సంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 2, 3 ప్రతి వాదులైన మీరు ఇందును గూర్చి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు మరియు I.A.No : 593/2023 నంబరున పిటిషనరు/ వాది దాఖలు చేసిన Order 39 Rule 1 and 2 R/w Section 94 and 151 C. P. C ప్రకారం టెంపరరీ ఇంజక్షన్ పిటీషనులో రెస్పాండెంట్లు 2,3 గా చూపబడిన మీకు ఈ విషయమై కూడా ఎన్నిసార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు మరియు పై నెంబరు పిటిషనులో 2,3 రెస్పాండెంట్లుగా చూపబడిన 2,3 ప్రతి వాదులు అయిన మీకు సదరు పిటిషన్ నందు నోటీసులు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనను అభ్యంతరములు ఉన్న యెడల 16-12-2024 వ తేది ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారు ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి :

తేది :23.11.2024

ఇట్లు
D.హయగ్రీవాచారి
అడ్వకేట్, అద్దంకి
సెల్ నెం : 9885874645

ప్రజాశక్తి
సోమవారం 25 నవంబరు 2024

మార్కాపురంలో గుప్పుమంటున్న గంజాయి

యువతే లక్ష్యంగా సాగుతున్న వ్యాపారం

బానిసలుగా మారుతున్న విద్యార్థులు

పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

ప్యాకెట్‌లలో దొరుకుతున్న గంజాయి

గంజాయి సేవించేందుకు తయారుచేసుకున్న ఓసీబీ పేపర్, బాంగ్,

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

దేశాభివృద్ధిలో కీలకమైన యువత మాదకద్రవ్యాల బారిన పడుతోంది. గంజాయి, ఇతర డ్రగ్స్ ఎక్కడ పడితే అక్కడ లభిస్తుండడంతో పదిహేనేళ్ల లోపు పిల్లలు మొదలు యువత పలువురు మాదకద్రవ్యాలకు బానిసలవుతున్నారు. మత్తు పదార్థాలు వివిధ రూపాల్లో లభిస్తుండడంతో ధూమపానం, మద్యపానం వంటివి క్రమంగా జీవితంలో భాగమై పలువురు విచక్షణ మరిచి నేరాలకు పాల్పడుతున్నారు. అంతేకాక ఈ అలవాటు వారి శారీరక, మానసిక ఎదుగుదలపైనా ప్రభావం చూపుతుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకప్పుడు మెట్రోపాలిటన్ నగరాలు, పెద్ద పెద్ద పట్టణాలకే పరిమితమైన ఈ సంస్కృతి ఇప్పుడు మారుమూల పల్లెలకు సైతం పాకింది. ముఖ్యంగా మార్కాపురం పట్టణంలో గంజాయి విక్రయాలు చాపకింద నీరులా విస్తరిస్తున్నాయి. ఫలితంగా చాలా మంది విద్యార్థులు, యువత దీనికి అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవడం వారి తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది.

వివిధ మార్గాల్లో గంజాయి సేవనం

కొంతమంది యువకులు ముఠాగా ఏర్పడి గుట్టు చప్పుడు కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వివిధ మార్గాల్లో గంజాయిని మార్కాపురం పట్టణానికి ఆకు రూపంలో తీసుకొచ్చి దానిని ఎండబెట్టుకుని పొడిగా మార్చుకొని వారు సేవిస్తుండడమే కాకుండా పొట్లాలుగా మార్చి ఒక ప్యాకెట్ 200 రూపాయల చొప్పున ఇతరులకు విక్రయిస్తున్నట్లు సమాచారం. వీరి వద్ద నుంచి కొనుగోలు చేసిన యువత బాంగ్ (నీటి ద్వారా), చులుమ్ (గంజాయి సేవించే గొట్టం), ఓసిబి సిగరెట్ పేపర్లో గంజాయి నింపుకొని తమకు అనువైన పద్ధతిలో చూసేవారికి అనుమానం రాకుండా ఈ గంజాయిని సేవిస్తున్నారు. మార్కాపురం పట్టణ శివారు ప్రాంతాలైన భగత్ సింగ్ కాలనీ, రేడియో క్వార్టర్స్, పూల సుబ్బయ్య కాలనీ, ఇందిరమ్మ కాలనీ, కొండపల్లి రోడ్డు, చెరువు కట్ట వద్ద, ఎస్టేట్, డ్రైవర్స్ కాలనీ, విజయ్ టాకీస్ కింది వైపు, పాత హౌసింగ్ కార్యాలయం, సాయి బాలాజీ థియేటర్‌కు వెళ్లే మార్గం లాంటి నిర్మానుష్య ప్రదేశాలతో పాటు నిర్వాసితులకు ఏర్పాటు చేసిన పునరావాస కాలనీల వద్ద విద్యార్థులు, యువత గుంపులు గుంపులుగా ఉంటూ స్టఫ్, జాయింట్ అంటూ పలు రకాల కోడ్‌లు పెట్టుకొని పెట్టుకుని గంజాయి సేవిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పట్టణ పరిధిలోని పూల సుబ్బయ్య కాలనీ ఆర్చి లోపల ప్రాంతాల్లో గంజాయి విక్రయాలకు పెద్ద ఎత్తున జరుగుతుండమే కాకుండా అక్కడే గంజాయి సేవిస్తున్నారు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒక ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు తన ఇంటి పరిసర ప్రాంతాల్లో గంజాయి సేవిస్తున్నారని వారిని కట్టడి చేయాల్సిందిగా పలు పర్యాయాలు పోలీస్, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోకపోవడంతో ఈ బ్యాచ్‌కు అడ్డు అదుపు లేకుండా పోతోంది.

యువత తల్లిదండ్రులు ఆందోళన........

కొంత మంది విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే గంజాయిని సరదా కోసం తాగి క్రమంగా బానిసలవుతున్నారు. తరవాత వారి ప్రవర్తనలో మార్పు కనిపించి జరిగిన విషయం తెలుసుకొని తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. విక్రయదారులు కొందరు విద్యార్థులు, యువతనే లక్ష్యంగా చేసుకొని దందాను గుట్టు చప్పుడు కాకుండా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. మార్కాపురం పట్టణ వ్యాప్తంగా పది మంది సరఫరాదారులు (పెట్లర్లు) ఉన్నట్లు తెలుస్తుంది. గంజాయి తాగిన యువత తమ ద్విచక్రవాహనాలను అతి వేగంగా నడిపిస్తూ రోడ్లపై వెళ్లే ఇతరులను భయాందోళనకు గురి చేస్తున్నారు. పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో నిఘా పెట్టకపోవడం వల్లే వీటి అమ్మకాలు విస్తరిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నియంత్రణకు చర్యలు

గంజాయి సరఫరాను అరికట్టేందుకు నిఘా పెట్టాం. గంజాయి విక్రయించినా, తాగినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొంటాం. గంజాయి విక్రయించే వారి గురించి సమాచారం వచ్చిన వెంటనే స్పందించి వారి ఆట కట్టించి జైలుకు పంపిస్తాం. యువత గంజాయికి బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. తల్లిదండ్రులు వారి పిల్లలపై దృష్టి పెట్టాలి.

-యు.నాగరాజు, డీఎస్పీ, మార్కాపురం

జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ఉత్సాహంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు

(మొదటి పేజీ తరువాయి)

వెయ్యిమందికిపైగా ఈ సభలకు హాజరయ్యారు. పివిఆర్ స్కూలు నుంచి మహాసభలు ప్రాంగణం టిటిడి కల్యాణమండపం వరకూ ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో చాలా రోజుల తర్వాత ఉపాధ్యాయులు పెద్దఎత్తున ప్రదర్శన చేశారు. యుటిఎఫ్ జండాలు చేతపట్టి ప్రదర్శనలో మహిళాఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. విద్యారంగం కోసం నినదించారు. విజయోత్సవ నినాదాలు చేశారు. టిటిడి కల్యాణమండపం ఆవరణలో జాతీయ, ఉద్యమజెండాలను సీనియర్ నేతలు ఎం,వెంకటేశ్వరరెడ్డి, కె.శ్రీనివాసరావు, ఒవి.వీరారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రారంభసభకు జిల్లా అధ్యక్షుడు వీరారెడ్డి అధ్యక్షత వహించారు. గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు ప్రారంభోత్సవ ఉపన్యాసం చేశారు. జిల్లాలో యుటిఎఫ్ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకూ ఉపాధ్యాయుల సమస్యలపై అనేక పోరాటాలు చేసిందన్నారు. అనేక విజయాలు సాధించామన్నారు. యుటిఎఫ్ బలోపేతంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామన్నారు. యుటిఎఫ్ ఉపాధ్యాయుల సమస్యల కోసం ఎంతో కృషి చేసిందన్నారు. యుటిఎఫ్ ఉద్యమానికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు బాధ్యతతో బోధన చేయాలన్నారు. సమాజం పట్ల బాధ్యతతో పని చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల కోసం కృషిచేయాలని కోరారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ తానూ గతంలో ఉపాధ్యాయరాలుగా పనిచేశానని గుర్తుచేసుకుంటూ ఆ వృత్తిలో ఎంతో గౌరవం పొందానన్నారు.ఎంతో సంతృప్తి పొందానన్నారు. యుటిఎఫ్ ఉపాధ్యాయుల కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసిందన్నారు. ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు నగర కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వెలిగే దీపం ఇతర దీపాలను వెలిగిస్తుందన్నారు. నేర్చుకునేవారే ఇతరులకు బోధించగలరన్నారు. ఇలాంటి పని ఒక ఉపాధ్యాయుడే చేయగలరన్నారు.ఇక భోజన విరామం అనంతరం యుటిఎఫ్ 50 ఏళ్ల ప్రస్థానంలో పనిచేసిన సీనియర్ నేతలను సన్మానించారు. వారి సేవలను కొనియాడుతూ అభినందించారు. ఉద్యమంలో త్యాగాలు చేసిన వారిని ప్రస్తావిస్తూ భావితరాలకు స్ఫూర్తి దాయకమన్నారు. స్వర్ణోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఆటలు,సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయుల్లో ఉన్న అంతర్గత నైపుణ్యాలను గుర్తించేలా పోటీలు నిర్వహించారు. స్వర్ణోత్సవ సభకు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు సభలను జయప్రదం చేసిన ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలిపారు.

ట్రూ అప్‌ఛార్జీలు రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఛార్జీలను రద్దు చేయాలని కోరారు. స్మార్ట్ మీటర్ల ఏర్పా టును నిలిపివేయాలని కోరారు.కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు ఎవి. పుల్లారావు, ఒంగోలు నగర అభివద్ధి సమితి కార్యదర్శి ఓగిరాల రాధాకష్ణమూర్తి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దేవతా శ్రీరాములు, సిఐటియు ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ నాయకులు దామా శ్రీనివాసులు, టి. భక్త సింగ్ రాజు, కె.విశ్వసేన్, డి.అంజిరెడ్డి, ఎ, లక్ష్మీనారాయణ, బి. ముసలారెడ్డి, ఎమ్‌డి.యాసిన్, విశ్రాంత ఉద్యోగులు ఉదయభాస్కర్, సుబ్బయ్య, సిఐటియు నాయకులు తంబి శ్రీనివాసులు, ఎస్‌డి. హుస్సేన్ పాల్గొన్నారు.

సెకీపై బాలినేని సంతకం చేశారు

(మొదటిపేజీ తరువాయి)

ఒప్పందం జరిగిందన్నారు. పగటిపూట ఉచిత విద్యుత్ సరఫరా చేశామన్నారు. ఇంత గొప్ప ఒప్పందాన్ని మంచిగా చెప్పాల్సింది పోయి అర్ధరాత్రి తనను నిద్రలేపి సంతకం చేయమన్నారని చెప్పడం ఏమిటన్నారు.సెకీ నుంచి వచ్చిన లెటర్‌లో బాలినేని రెండుసార్లు సంతకం పెట్టాడని చెప్పారు. 2021 సెప్టెంబరు 15న వచ్చిన లెటర్‌లోనూ సంతకం ఉందన్నారు. ఆ రోజుకు ఆరోజే అప్రూవ్ కాలేదన్నారు. ఇంధనశాఖ కార్యదర్శితో కమిటీ వేశాక నెలరోజుల తర్వాత క్యాబినెట్‌కు వచ్చిన లేఖలోనూ బాలినేని సంతకం ఉందన్నారు. రెండు సార్లు సంతకం పెట్టికూడా తాను సంతకం పెట్టలేదని చెప్పడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇలా ఎలా మాట్లాడుతున్నారని అన్నారు. చంద్రబాబు, బాలినేనిని అడుగుతున్నానని, క్యాబినెట్‌లో అనేక విషయాలు చర్చకు టేబుల్ అంశంగా కూడా వస్తాయా? రావా? అని ప్రశ్నించారు. ఎవరి మెప్పుకోసమో, ఎవరికో దగ్గరవ్వడం కోసమో రాజకీయంగా ఎదిగేందుకు బాలినేని ఇలా దిగజారుతారని తాను కలలో కూడా అనుకోలేదని చెవిరెడ్డి తెలిపారు. పదవుల కోసం వ్యక్తిత్వం దిగజార్చుకోవడం దారుణంగా ఉందన్నారు. జగన్‌ను అంటే గుర్తిస్తారనే భ్రమలో బాలినేని ఉన్నారని చెప్పారు. ఎమ్మెల్సీకోసమో లేక మరో పదవి కోసమో ఇలా దిగజారి మాట్లాడతావని ఊహించలేదన్నారు. వైసిపిలో స్వేచ్ఛలేదని చెబుతున్నావని, వాస్తవానికి స్వేచ్ఛఉన్న కొద్దిమంది నేతల్లో మీరొకరని చెప్పారు. ఆనాడు మంత్రిగా ఉన్నపుడు ఇతర పార్టీల నేతలతో కలిసి ప్రత్యేక విమానంలో విదేశాలకు వెళ్లారు కదా? అంత స్వేచ్ఛ ఇపుడు కూటమి ప్రభుత్వంలో ఎవరికైనా ఉందా? అని చెవిరెడ్డి ప్రశ్నించారు. పుట్టినిల్లు మిమ్మల్ని చాలా గౌరవంగా చూసుకున్న విషయాన్ని మరిచిపోవద్దన్నారు. ఎవరినో సంతృప్తి పరచడానికి పార్టీపై అబండాలు వేయవద్దన్నారు. నీ స్థాయిని దిగజార్చు కోవద్దని హితవు పలికారు. ఈ సమావేశంలో వైసిపి ఒంగోలు ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు, ఆర్యవైశ్య కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, వైసిపి నాయకులు లంకపోతు అంజిరెడ్డి, కఠారి శంకర్, కెవి. రమణారెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మద్యం అధిక ధరలకు విక్రయిస్తే జరిమానా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా అధిక ధరలకు మద్యం విక్రయిస్తే మద్యం దుకాణాల లైసెన్సులను రద్దు చేస్తామని యర్రగొండపాలెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ సిహెచ్ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం యర్రగొండపాలెం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.

దీన స్థితిలో అభాగ్యురాలు

రెండు రోజులుగా చలికి అల్లాడుతున్న వృద్ధురాలు

కదలలేని స్థితిలో వృద్ధురాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద గల ఆంజనేయస్వామి దేవాలయం ప్రక్కన ఓ వృద్ధురాలు చలికి అవస్థలు పడుతోంది. వద్ధాప్యంతో నడవలేని, అన్నం కూడా తినలేని స్థితిలో వృద్ధురాలు ఉంది. పైకి లేవడానికి నడుములు సహకరించడం లేదు. మాట్లాడలేక పోతోంది. భక్తులు, బాటసారులు అందించిన ఆహారాన్ని కూడా తినలేకపోతోంది. తనగురించి ఏమీ చెప్పడం లేదు. కన్నీళ్లు పెట్టుకొని బాధపడుతోంది. కుటుంబ సభ్యులు పోషించలేక, నిర్దయగా ఆమెను అక్కడ వదిలి వెళ్లినట్లు స్థానికులు భావిస్తున్నారు. ఆ వృద్ధురాలి దీన స్థితి చూసి బాధపడటం తప్ప స్థానికులు ఏమీ చేయలేకపోతున్నారు. అధికారులు, స్వచ్ఛంద సంస్థలు స్పందించి ఆమెను వృద్ధాశ్రమంలో చేర్చాలని స్థానికులు కోరుతున్నారు.

కారు దగ్ధం.. తప్పిన ప్రమాదం

దగ్ధం అవుతున్న కారు

ప్రజాశక్తి-మార్కాపురం

కారు దగ్ధమైన సంఘటన మార్కాపురం పట్టణంలోని లక్కీ షాపింగ్ మాల్ వద్ద ఆదివారం జరిగింది. అందిన వివరాలు ప్రకారం.. గుంటూరు జిల్లా వినుకొండకు చెందిన వ్యక్తులు విజయవాడ నుంచి కారులో శ్రీశైలం బయలుదేరారు. మార్గ మధ్యలోని మార్కాపురంలోని లక్కీ షాపింగ్ మాల్‌లో దుస్తులు కొనుగోలు చేశారు. అనంతరం శ్రీశైలం బయలుదేరాలని కారు ఎక్కుతుండగా ఇంజన్‌లో పొగలను డ్రైవర్ గమనించాడు. ఏదో జరుగుతోందని గమనించే లోపల మంటలు వ్యాపించాయి. దీంతో కారులో ప్రయాణించాల్సిన వారంతా దూరంగా వెళ్లారు. విషయాన్ని అగ్నిమాపక సిబ్బందికి చేరవేయగా సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. కారు ఇంజన్‌లో ఎడమ వైపు కాలిపోవడంతో నష్టం జరిగింది. ప్రయాణ సమయంలో ఇదే ప్రమాదం జరిగినట్లయితే ప్రాణ నష్టం జరిగి ఉండేదని, ఆగివున్న సమయంలో ప్రమాదం జరగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ట్రాఫిక్‌లో నిలిచిపోయిన వాహనాలు

శ్రీశైలం రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలో శ్రీశైలం రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. గణపతి చెక్‌పోస్టు నుంచి వెలుగొండ తీగలేరు కాలువ వరకు సుమారు కిమీ వరకు వాహనాలు నిలిచిపోయాయి. శ్రీశైలం వెళ్లి వచ్చే భక్తుల వాహనాలు కార్తిక మాసంలో చివరి సోమవారం కావడంతో శ్రీశైలం వెళ్లే భక్తుల వాహనాలతో రద్దీగా మారింది. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సుమారు రెండు వేల వాహనాలు తరలి వెళ్లినట్లు సమాచారం. ఎస్సై మహేష్, అటవీ శాఖ సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-తర్లుపాడు

మండలంలోని మేకలవారి పల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేసి ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి, రెండు బైక్‌లు, రూ.6400 నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే నాగేండ్ల ముడుపు గ్రామంలో పేకాడుతున్న నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.1950 నగదు స్వాధీనం చేసుకున్నారు.

పోరాటాలతో కమ్యూనిస్టులకు పెరుగుతున్న ఆదరణ

సిపిఎం బాపట్ల పట్టణ మహాసభలో జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

ప్రజాశక్తి - బాపట్ల

పాలకవర్గాలు సృష్టించే దోపిడీ విధానాలకు విసిగిపోయిన ప్రజలు కమ్యూనిస్టులను బలపరిచే రోజు ఎంతో దూరంలో లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. పట్టణంలో పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయం సీతారాం ఏచూరి ప్రాంగణంలో ఆదివారం జరిగిన సిపిఎం బాపట్ల పట్టణ 10వ మహాసభలో ఆయన మాట్లాడారు. సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభలో గంగయ్య మాట్లాడుతూ బిజెపి దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచిపెడుతుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనం కోసం మతోన్మాద శక్తులు దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయని అన్నారు. పేదల సమస్యలు పరిష్కరించటంలో బిజెపి, టిడిపి, జనసేన, జగన్ ఒకే బాటలో పయనిస్తున్నారని ఆరోపించారు. పాలకులు మారినా పేదల జీవితాల్లో మార్పు రాలేదని అన్నారు. ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయడం లేదని అన్నారు. ఈ తరుణంలో లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు బలపడాల్సిన అవసరం ఉందన్నారు. మహాసభ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు మార్గదర్శకం అవుతాయని అన్నారు. బాపట్ల పట్టణాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు కొత్త పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించే దిశగా కృషి చేయాలని కోరారు. బాపట్లలో ఆటోనగర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నిలిచిపోయిన వైద్య కళాశాల పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఉప్పరపాలెం రైల్వే గేటు వద్ద రాకపోకలకు ఆటంకం లేకుండా అండర్ పాస్ నిర్మించాలని, పట్టణంలోని వివిధ కాలనీలు వర్షపు నీటితో ముంపునకు గురికాకుండా డ్రైనేజీ వ్యవస్థ ఆధునికరించాలని తీర్మానించారు. రాజీవ్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ, ఉప్పరపాలెం, వెన్నెలకంటి నగర్, హనుమంతరావు కాలనీ, దేవుడు మాన్యం కాలనీల ముంపు సమస్య నివారించాలని పేర్కొన్నారు. మూలపాలెం, బేతనీకాలని, ప్యాడిసన్ జగనన్న కాలనీల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. సూర్యలంకను పర్యాటక కేంద్రంగా సౌకర్యాలు అభివృద్ధి చేయాలని తీర్మానించారు. సముద్రతీరం తీరం వెంట ఉన్న మడ అడవులను రక్షించాలని కోరారు. వాటిని అభివృద్ధి చేస్తేనే ప్రకృతి వైపరీత్యాల సమయంలో సముద్రతీరం కోతకు గురి కాకుండా ఉంటుందని అన్నారు. ఆక్రమణలకు గురవుతున్న మడ ప్రాంతాన్ని పరిరక్షించాలని అన్నారు. నిజాంపట్నం పోర్టును ఆధునికరించాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, అర్హులైన పేదలందరికీ నివేశన స్థలాలు ఇచ్చి రూ.5లక్షలతో పక్కా గృహాల నిర్మించి ఇవ్వాలని కోరారు. పూల సాగునకు అనువైన భూములతోపాటు కూరగాయలు, అలంకార, ఔషధ మొక్కల పెంపకాన్ని చేపట్టే సన్న, చిన్న కారు రైతులను ప్రోత్సహించేందుకు ఉద్యానవన సాగుదారులుగా గుర్తించాలని కోరారు. పూలు పెంపకం దారులకు గిట్టుబాటు ధర లభించే విధంగా మార్కెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు 75శాతం సబ్సిడీతో రుణాలు ఇవ్వాలని అన్నారు. ఆక్వా సాగును పరిశ్రమగా గుర్తించాలని అన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలుచేసి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మహాసభలో తీర్మానం చేశారు. తొలుత సిపిఎం సీనియర్ నాయకులు వెలగా శివరామయ్య సిపిఎం పతాకాన్ని ఆవిష్కరించారు. కామ్రేడ్ ఏచూరి సీతారాం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సభలో పట్టణ కమిటీ కార్యదర్శి భోగిరెడ్డి, సభ్యులు మున్నంగి కుమార్, కె రవి కిరణ్, కె శరత్, ఎస్ఎం సుభాని, ఓ లక్ష్మణ, వి వెంకటేశ్వరమ్మ ఏడుగురు సభ్యులతో కమిటీ ఎన్నుకున్నారు. ఈనెల 30, డిసెంబర్ 1న జరిగే సిపిఎం జిల్లా మహాసభలకు ఏడుగురు కమిటీతోపాటు ప్రత్యేక ఆహ్వానితులుగా సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై భాస్కరరావు హాజరు కానున్నట్లు ప్రకటించారు. సభలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సిహెచ్ మజుందార్, ఎన్ బాబురావు, పి కొండయ్య, నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి, కె శరత్, కె రవి కిరణ్, సుభాషిణి, జాలాది విజయరావు, దినేష్, ఆఫీసు ఏరియా శాఖ, వెదుళ్ళపల్లి శాఖ, ఉప్పరపాలెం శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకోవాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - బాపట్ల

ప్రభుత్వ విద్యా వ్యవస్థను, విధానాన్ని కాపాడుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ కోరారు. ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన యుటిఎఫ్ జిల్లా స్వర్ణోత్సవ మహాసభ ఆయన మాట్లాడారు. సభకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జె వినయ్ కుమార్ అధ్యక్షత వహించారు. సభలో ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు నిధుల కోసం గత ప్రభుత్వం పాఠశాల విద్యను చిన్నాభిన్నం చేసిందని అన్నారు. నేటి ప్రభుత్వం ప్రక్షాళనకు పూనుకోవాలని కోరారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. జిఒ 117 రద్దుచేసి ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం మాట్లాడుతూ యుటిఎఫ్ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. యుటిఎఫ్ రాష్ట్రంలోనే పెద్ద ఉపాధ్యాయ సంఘమని పేర్కొన్నారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా విధానాన్ని బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్య నేర్పాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తొలుత స్వర్ణోత్సవాలు జయప్రదం చేయాలని పట్టణంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కారంచేడు మండల ఉపాధ్యాయులు నరసింహారెడ్డి కుమార్తె చిన్నారి భాష్మిక ప్రదర్శించిన భరత నాట్యం, ఫోక్ డాన్స్ ఎంతగానో అలరించాయి. ఉపాధ్యాయులు ప్రదర్శించిన కోలాటం చూపరులను ఆకట్టుకుంది. బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబును యుటిఎఫ్ నాయకులు సన్మానించారు.

సలగల రాజశేఖర్ బాబుకు జ్ఞాపకం అందిస్తున్న నిర్వాహకులు

నూతన కమిటీ ఎన్నిక

యుటిఎఫ్ జిల్లా నూతన కమిటీ గౌరవాధ్యక్షులు పి పాపారావు, అధ్యక్షులు జె వినయ్ కుమార్, సహాధ్యక్షులు బండి బిక్షాలు బాబు, సహాధ్యక్షురాలు ఆర్ హరిప్రియ, ప్రధాన కార్యదర్శి ఎ శ్రీనివాసరావు, కోశాధికారి ఎం వెంకటేశ్వరరెడ్డి, జిల్లా కార్యదర్శులు కె రవిబాబు, యు చెంచయ్య, వి విజయలక్ష్మి, ఎంవిబి సుబ్రహ్మణ్యం, పి సురేష్, పి రామాంజనేయులు, ఎం సురేష్, ఆర్ పద్మావతి, కెవిఎస్ఎన్ కోటేశ్వరరావు, బి వినోద్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్స్ ఎస్డి హబీబ్, సిహెచ్ బాపయ్య, బి శ్రీనివాసరెడ్డి, జి రాజకుమారి, ఆడిట్ కమిటీ సభ్యులు టి సుబ్బారావు, వలిఖాన్, పి సీతా రామరాజు, ఎయిడెడ్ కన్వీనర్ కె శ్రీనివాసరావు, అకడమిక్ సెల్ కన్వీనర్ సిహెచ్ హనుమంతరావు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ నాగమల్లేశ్వరరావు వ్యవహరించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు పాల్గొన్నారు.

ఐక్యతతో ఆర్థికంగా ఎదగాలి

ప్రజాశక్తి - బాపట్ల

యాదవులు ఐకమత్యంగా ఉండి రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని చీరాల శాసన సభ్యులు ఎంఎం కొండయ్య అన్నారు. సూర్యలంక తీరం నగర వనంలో బాపట్ల యాదవ సంఘం నాయకులు ఏర్పాటు చేసిన యాదవ కార్తీక వన సమారాధనకు ఆయన హాజరయ్యారు. సూర్యలంక తీరాన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తే పర్యాటకుల సంఖ్య మరింతగా పెరుగుతుందని అన్నారు. అనంతరం యాదవ సంఘాల నాయకులు కొండయ్యను సన్మానించి సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. టిడిపి బాపట్ల పట్టణ అధ్యక్షుడు గోలపల శ్రీనివాస రావు, మద్దిబోయిన సోమరాజు, పులి వాసు, పిన్నిబోయిన ప్రసాద్, తోట నారాయణ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : ఐలవరంలో త్రవ్వకాలవ వంతెన వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన వన సమారాధనలో శాసన సభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. చేనేత జోలి శాఖ డిఒ పడమటి వెంకటరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆనందబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక టిఎం రావు ఉన్నత పాఠశాల్లో అద్దేపల్లి, భట్టిప్రోలు పద్మశాలియ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మన సమారాధనలోను ఆనందబాబు పాల్గొన్నారు. మాచర్ల నాగరాజు, దీపాల ప్రసాదు, యశోద కృష్ణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొండయ్యను సన్మానిస్తున్న నాయకులు

వన సమారాధనలో ఎమ్మెల్యే ఆనందబాబు

విద్యుత్ సమస్యలపై గొట్టిపాటి సమీక్ష

ప్రజాశక్తి - అద్దంకి

చర్చిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

విద్యుత్ సమస్యలపై ఆ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం సమీక్షించారు. నియోజకవర్గం పరిధిలో నూతనంగా నిర్మింపదలచిన సబ్ స్టేషన్లకు సంబంధించి భూ సేకరణ పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులను సమన్వయం చేసుకుని త్వరితగతిన భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. ఆర్డిఎస్ఎస్ పథకం ద్వారా గ్రామాలకు నాణ్యమైన విద్యుత్తు అందేలా త్రీఫేస్ లైన్లు ఏర్పాటు, నూతన వ్యవసాయ కనెక్షన్లు మంజూరుకు సంబంధించి గ్రామాల్లో జరిగిన పనులను వాకబు చేశారు. అధికారులు నిర్లక్ష్య వైఖరి విడనాడి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అద్దంకి నగర పంచాయతీ, అద్దంకి, మేదరమెట్ల పరిధిలో విద్యుత్ లైన్లు ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గ్రామాల్లోనూ నాణ్యమైన విద్యుత్ అందించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెప్పారు. ఆదిశగా నియోజకవర్గ పరిధిలో విద్యుత్ వినియోగం (లోడ్) అవసరాన్ని బట్టి కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నూతన వ్యవ సాయ కనెక్షన్ల మంజూరు చేసి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ ఎస్ఈ, ఈఈ, డిఈ పాల్గొన్నారు

రెస్టారెంట్ ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి రవి కుమార్

రెస్టారెంట్‌నుప్రారంభించిన గొట్టిపాటి

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని రామనగర్ ప్రాంతంలో సూర్య గార్డెన్ అండ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజన ప్రియులకు మంచి రుచికరమైన తాజా పదార్థాలు అందించాలని సూచించారు. వ్యాపారం అభివృద్ధి చెందాలంటే వినియోగదారుల మన్ననలు పొందే విధంగా రుచికరమైన ఆహ్లాదకరమైన వాతావరణన్ని కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఆనందబాబు

పేదలకు వరం సిఎం సహాయ నిధి

ప్రజాశక్తి - వేమూరు

అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్థిక స్థోమత లేని పేదలకు సిఎం సహాయ నిధి వరమని ఎంఎల్ఏ నక్క ఆనందబాబు అన్నారు. నియోజకవర్గంలో అనారోగ్యంతో చికిత్స పొందిన ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన రూ.2.15లక్షల విలువైన చెక్కులను ఆయన ఆదివారం అందజేశారు. అమర్తలూరు మండలం ఇంటూరు గ్రామానికి చెందిన కోపూరి నీలాంబరం, పాంచాలవరం గ్రామానికి చెందిన బొడ్డు లక్ష్మి తిరుపతమ్మ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందన మన కుటుంబ సభ్యులకు, మోపర్రు గ్రామానికి చెందిన గోగినేని వెంకట సాంబశివరావు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. వీరి చికిత్స కోసమైన ఖర్చును ఎంఎల్ఏ రిఫరెన్స్ లెటర్ ద్వారా సిఎం సహాయ నిధి కార్యాలయానికి పంపించారు. మంజూరైన నగదును చెక్కు రూపంలో కోపూరి నీలాంబరంకు రు.1,16,656, బొడ్డు లక్ష్మి తిరుపతమ్మకు రూ.61,679, గోగినేని వెంకట సాంబశివరావుకు రూ.37,205 అందజేశారు.

టివి బహూకరిస్తున్న డాక్టర్ బాబురావు, సుభాషిణి

ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకుంటే మంచి ఫలితాలు వస్తాయని ప్రేమ హాస్పిటల్ ఎండి డాక్టర్ బాబురావు, సుభాషిణి దంపతులు అన్నారు. పట్టణంలోని ఉడ్‌నగర్‌లోని ఆనంద నిలయం బాలికల వసతిగృహంకు టివి ఆదివారం బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు అందరూ బాగా చదువుకుని చదువులో రాణించాలని అన్నారు. ప్రభుత్వం, దాతలు అందించిన సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ తల్లి, దండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. టివి ద్వారా మనబడి వంటి విద్యా ఛానెల్ల ద్వారా అనేక విషయాలు నేర్చుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డన్ విజయకుమారి పాల్గొన్నారు.

గాంధీ పార్క్ ఇక కనుమరుగేనా..?

- తొలగించేందుకు ఉపక్రమించిన అధికారులు
- నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణ నడిబొడ్డున ఉన్న చరిత్ర కలిగిన గాంధీ పార్కు ఇక కనుమరుగు కానుంది. ఆహ్లాదకరంగా ఉన్న పార్కును తొలగించేందుకు మున్సిపల్ అధికారులు ఆదివారం ఉపక్రమించారు. దీనిపై సర్వత్రా నిరసన వ్యక్తం అవుతోంది.

జాతిపిత మహాత్మాగాంధీ జ్ఞాపకార్థంగా మార్కాపురంలో 1957లో గాంధీ పార్క్‌ను ప్రభుత్వ నిధులతో నిర్మించారు. ఇక్కడే గడియార స్తంభం నిర్మించారు. ఆ గడియార స్తంభం మార్కాపురం పట్టణానికి ఆకర్షణ అని చెప్పాలి. పార్కు ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహం నెలకొల్పారు. గాంధీ జయంతి, వర్ధంతి రోజులతో పాటు స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకలు ఇక నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. గాంధీ పార్కు పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా ఉంది. అందులో టీవీ కూడా ఉంది. ఉదయం, సాయంత్రం వేళల్లో వార్తలతో ప్రభుత్వం-ప్రజలకు మధ్య వారధిగా గాంధీపార్కు ఉంది. గయార స్తంభంపై ఏర్పాటు చేసిన పెద్ద సైజులోని గయారం గంట గంటకూ సమయాన్ని గుర్తు చేస్తుంటుంది. పాదాచారులు, పట్టణ ప్రజలు సేద తీర్చుకునేందుకు పార్కులో బెంచీలు ఉన్నాయి. నీడనిచ్చే చెట్లు ఉన్నాయి. ఎవ్వరికీ అడ్డురాని గాంధీ పార్కు ప్రస్తుతం రాకపోకలకు అంతరాయం అంటూ తొలగించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడం ఏమిటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణల పేరుతో తొలగించిన చిరు వ్యాపారులకు గాంధీ పార్కులో బంకులను ఏర్పాటు చేసేందుకు గాంధీ పార్కును వినియోగిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. చిరు వ్యాపారులకు ఉపాధి కల్పించే ఆలోచన నిజంగా ఉంటే పట్టణంలోని అనేక ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాల గోడల లోపల నుంచి అవకాశం కల్పించవచ్చు. ఇటీవల ఆక్రమణల తొలగింపుతో 650 కుటుంబాలకు పైగా జీవనోపాధి కోల్పోయారు. గాంధీ పార్కు మినహాయిస్తే మిగిలిన ప్రదేశాల్లో చాలా మేరకు ఉపాధి మార్గాలు చూపే అవకాశాలు ఉన్నాయి. వాటన్నింటినీ వదిలేసి పట్టణ నడిబొడ్డున ఉన్న భారతదేశం కోసం, భారతీయుల కోసం త్యాగం చేసిన మహాత్ముని జ్ఞాపకార్థం చెరిపివేస్తామంటే ఎవరూ ఊరుకోరని పట్టణ వాసులు హెచ్చరిస్తున్నారు. గాంధీ పార్కు నిర్వహణ, అభివృద్ధి పనులను 1996 నుంచి మున్సిపల్ అధికారులు కాకుండా... మార్కాపురం యూత్ సర్వీస్ సొసైటీ (మైస్) సంస్థ చేపట్టింది. ఈ సంస్థను స్వర్గీయ డాక్టర్ చెప్పల్లి కిశోరశేఖరరెడ్డి పట్టణంలోని పలువురు ఉత్సాహవంతులతో కలిసి స్థాపించారు. డాక్టర్ కిశోర శేఖరరెడ్డి సొంత నిధులతో పార్కు అభివృద్ధికి కృషి చేశారు. ఆయన మరణానంతరం ఆయన సతీమణి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ గాంధీ పార్క్ నిర్వహణ, అభివృద్ధి బాధ్యతలను తీసుకున్నారు. పార్కును సుందరంగా తీర్చిదిద్దారు. గాంధీ పార్కును తొలగిస్తున్నారని తెలుసుకున్న డాక్టర్ చెప్పల్లి కనకదుర్గతో పాటు పట్టణంలోని పలువురు యువకులు పార్కు వద్దకు చేరారు. మున్సిపల్ అధికారులకు ఇది తగదని చెప్పారు. పార్కును అభివృద్ధి చేయాలే కానీ... తొలగిస్తామనడంలో అర్థం లేదని చెప్పారు. కొందరు పార్కులో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆరోపించగా డాక్టర్ కనకదుర్గ కొట్టిపారేశారు. పార్కు చుట్టూ మొన్నటి వరకూ బంకులు ఏర్పాటుతో లోపల ఏమి జరుగుతోందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. పార్కు మూసుకుపోయేలా అడ్డుగా ఉన్న బంకులను ఏర్పాటు చేసింది మున్సిపల్ అధికారులేనన్నారు. కుంటి సాకులతో పార్కును తొలగిస్తామని చెప్పడం సరికాదని హితవు పలికారు. గాంధీ పార్కును తాము అభివృద్ధి చేసుకుంటామని, పార్కు జోలికి రావద్దని డాక్టర్ కనకదుర్గ మున్సిపల్ కమిషనర్ నారాయణరావుకు విజ్ఞప్తి చేశారు.

గాంధీ పార్కు గ్రిల్స్ తొలగించిన సిబ్బంది

మాట్లాడుతున్న డాక్టర్ కనకదుర్గ

ఆధా(రం)ర్ కోసం అవస్థలు

- పదేళ్లకోసారి అప్‌డేట్ చేసుకోవాలంటున్న యుఐడిఎఐ
- వచ్చేనెల 14వరకూ గడువు
- పనిచేయని కేంద్రాలు
- ప్రజలకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పుట్టిన పిల్లల దగ్గర నుంచి వద్ధుల వరకూ ప్రతి పనికీ ఆధార్ తప్పనిసరి అయ్యింది. ప్రజల గుర్తింపునకు సంబంధించి అతి ముఖ్యమైన డాక్యుమెంట్లలో ఇది ఒకటి. పాన్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నా ఆధార్ కార్డు ఖచ్చితంగా ఉండాల్సిందే. ఆధార్ కార్డు పొందిన ప్రతి ఒక్కరూ పదేళ్లకోసారి అడ్రస్ ప్రూఫ్‌ను సమర్పించి సెంట్రల్ ఐడెంటిటీస్ డేటా రిపాజిటరీ (సిఐడిఆర్)లోని వివరాలు అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ సేవలను ఉచితంగా కల్పిస్తూ ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవడానికి యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడిఎఐ) వెసులుబాటు కల్పించింది. ప్రతి ఒక్కరికీ ఆధార్ ఉండాలని, పదేళ్ల కిందట తీసుకున్నవారు వాటిని నవీకరించుకోవాలని ప్రభుత్వం పదే పదే చెబుతుంది. అయితే చాలా మంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. తీరా అవసరమైనప్పుడు ఆధార్ కేంద్రాల వద్దకు పరుగులు తీస్తున్నారు.

సంక్షేమ పథకాలకు తప్పనిసరి..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలను పొందేందుకు ఆధార్ తప్పనిసరి. ఆధార్‌లో సాంకేతిక తప్పిదాలుంటే అర్హులు సైతం సంక్షేమ ఫలాలకు దూరమయ్యే అవకాశముంది. ఆధార్‌లో పొరపాట్లు ఉంటే ఉద్యోగులు, వ్యాపారులకు ఇబ్బందులు తప్పవు. ప్రస్తుతం విద్యార్థులకు అపార్ నమోదు ప్రక్రియ చేపడుతున్నారు. కొందరు విద్యార్థుల ఆధార్, పాఠశాల రికార్డుల్లో నమోదైన వివరాలు సరిపోకపోవడంతో అపార్ నమోదు సాధ్యం కావడం లేదు. దీంతో అత్యవసరంగా ఆధార్‌లో సవరణలు చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ విద్యార్థులందరికీ అపార్ నమోదు తప్పనిసరి చేయడంతో జిల్లా వ్యాప్తంగా ఈ ప్రక్రియను చేపడుతున్నారు.

డిసెంబరు 14 వరకూ అవకాశం..

ఆధార్ సేవలను ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా 144 ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే వాటిలో కొన్ని మరమ్మతులకు గురి కాగా 54 ఆధార్ కేంద్రాలు మాత్రమే పని చేస్తున్నాయి. అవి కూడా పని చేయకపోతుండడంతో ఆధార్ అప్‌డేట్‌కు ప్రజలు నిరంతరం సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆధార్ వివరాలను పదేళ్లకోసారి అప్‌డేట్ చేసుకోవాలని యూఐడిఎఐ గతంలో ప్రకటించింది. అప్పటి నుంచి పలుమార్లు గడువు పొడిగిస్తూ వస్తోంది. ఆధార్ ఉచిత అప్‌డేట్ గడువును ఈ ఏడాది చివరి వరకూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 14 వరకూ అవకాశం ఉంటుందని పేర్కొంది.

ఆధార్ మార్పుల రుసుము ఇలా..

ఆధార్ కార్డులో డెమోగ్రఫిక్ అప్‌డేట్ చేయించుకునేందుకు రూ. 50, డెమోగ్రఫిక్ అప్‌డేట్‌తో లేదా తప్పనిసరి బయోమెట్రిక్ చేయించుకునేందుకు రూ. 100, హోం ఎన్‌రోల్‌మెంట్ అండ్ అప్‌డేట్ సర్వీస్‌కు రూ. 700, ఒక్కో అదనపు నివాసికి రూ. 350, ఆధార్‌ను డౌన్‌లోడ్ చేసి ఇచ్చేందుకు రూ. 30 చొప్పున రుసుం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది.జిల్లా వ్యాప్తంగా సరిపోయినన్ని ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం, ఉన్న వాటికి మరమ్మతులు చేయించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ ఆధార్ కార్డులలో తప్పులు సరి చేయించుకునేందుకు ఒక్కొక్కరు ఆధార్ కేంద్రం చుట్టూ రెండు, మూడు రోజులు పాటు తిరగాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా అదనపు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు ప్రజలు కోరుతున్నారు.

ఆధార్ కార్డు అప్‌డేట్ కోసం వచ్చిన విద్యార్థులు

అపార్ కోసం ఇక్కట్లు

షేక్ వసీఖ్, పదో తరగతి, యర్రగొండపాలెం

పాఠశాలలోని రికార్డుల ప్రకారం ఆధార్ కార్డులో పుట్టిన తేదీ, పేరులో తప్పు ఒప్పులు సరి చేయించుకునేందుకు పాఠశాలకు సెలవు పెట్టి ఆధార్ కేంద్రాల చుట్టూ తిరగాల్సి వస్తోంది.ఆధార్ కేంద్రాలు సరిపోయినన్ని లేకపోవడంతో ఈ సమస్య ఉత్పన్నమవుతుంది.

ఆధార్ కేంద్రాలను పెంచాలి

షేక్ మియా, యర్రగొండపాలెం

ఆధార్ కేంద్రాలు ఎక్కువగా లేకపోవడం వల్ల అగచాట్లు పడాల్సి వస్తోంది. పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల ప్రజలు కూడా యర్రగొండపాలెం వచ్చి ఆధార్ కార్డుల్లో తప్పు ఒప్పులు సరి చేయించుకోవాల్సి వస్తోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం మండలానికి రెండు చొప్పున అదనపు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలి.

మొసలి కన్నీరు కార్చుతున్న జగన్

మంత్రి డాక్టర్ స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

ఐదేళ్లపాటు విద్యార్థులను మోసం చేసిన జగన్ అధికారం కోల్పోయాక మొసలి కన్నీరు కారుచ్చతున్నారని రాష్ట్ర సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి విమర్శించారు. తూర్పునాయుడు పాలెంలోని తన నివాసంలో ఆదివారం ఆయన మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి జగన్ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. వైసిపి హయాంలో ఫీజులు చెల్లించలేదని కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను కనీసం పరీక్షలు కూడా రాయనివ్వలేదని తెలిపారు. పరీక్షల్లో పాసైన విద్యార్థులకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వలేదన్నారు. దీంతో ఆ విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లలేని దుస్థితి ఏర్పడినట్లు తెలిపారు. పీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ .3 వేల కోట్లు ఆపింది మీరు కాదా అని మంత్రి ప్రశ్నించారు. బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాని ఫలితంగా 11 సీట్లకే పరిమితమయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం విడతల వారీగా ఫీజు రీయింబంర్స్‌మెంట్ బకాయిలు చెల్లిస్తుందన్నారు. తమ ప్రభుత్వం విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వదని తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం బాటలు వేస్తుందని మంత్రి తెలిపారు.

మాట్లాడుతున్న జివి. కొండారెడ్డి

మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొండారెడ్డి

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

మార్కాపురంలో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొండారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం మార్కాపురం మండల మహాసభ తురక ఏడుకొండలు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ ప్రధానమైన సమస్యలను పరిష్కారం కోరుతూ ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని తెలిపారు. మెడికల్ కళాశాల, వెలిగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలన్నారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు పరిహారం అందజేయాలన్నారు. మార్కాపురం పరిసర ప్రాంతంలోని లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేసి రైతులకు నీరు అందించాలన్నారు. ప్రభుత్వం పలకల కార్మికులకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరారు. ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలకు సాగర్ నీరు సరఫరా చేయాలలన్నారు. మార్కాపురం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గొర్రెల, మేకల పెంపకందారులకు ప్రభుత్వ జీవో నెంబర్ 559, 1016 ప్రకారం ప్రభుత్వ భూమిని సొసైటీలకు కేటాయించాన్నారు. పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దగ్గుబాటి సోమయ్య,జిల్లా కమిటీ నాయకులు డికెఎం. రఫీ, మండల నాయకులు జి.రాజశేఖర్ రెడ్డి, ఎం.బాలశేషయ్య, జె.నాగరాజు, ఆర్.తిరుపతయ్య, జె.నాగయ్య, పి.లక్ష్మయ్య, పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

26న బాపట్లలో కార్మిక, కర్షక మహా ప్రదర్శన

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సిఐటియు అధ్యక్షులు మణిలాల్

ప్రజాశక్తి - రేపల్లె

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నవంబరు 26న జరుగు ప్రదర్శన, సభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ మణిలాల్ కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో కార్మిక, ప్రజాసంఘాల ఉమ్మడి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఆనంతరం కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ 13 కేంద్ర కార్మిక సంఘాలు, 500రైతు సంఘాలు సంయుక్తంగా జిల్లా కేంద్రాల్లో నవంబరు 26న దేశవ్యాప్త నిరసనలకు పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. అందులో భాగంగా బాపట్ల జిల్లా కేంద్రంలో జరిగే మహా ప్రదర్శనకు పెద్దసంఖ్యలో రైతులు, కార్మికులు హాజరు కావాలని కోరారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ పదేళ్ల కాలంలో కార్మికుల హక్కులు కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్పోరేట్ యాజమాన్యాలకు కొమ్ము కాస్తూ కార్మిక హక్కులు హరించారని అన్నారు. కనీస వేతనాలు అమలు పర్చడం లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తున్నారని అన్నారు. రిజర్వేషన్స్ లేకుండా చేసే కుట్ర చేస్తుందని అన్నారు. పనికి ఆహార పథకం నిధులకు కోత పెడుతున్నారని అన్నారు. కౌలు రైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు అందించాల్సిన పాలక ప్రభుత్వాలు ఆ పని చెయ్యడం లేదని అన్నారు. 50ఏళ్ల దాటిన కార్మిక, కర్షక పేదలకు రూ.10వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ రోజు రోజుకి ధరలు వీపరీతంగా పెంచుతున్న మతోన్మాద మోడీ ప్రభుత్వంపై మన రాష్ట్రంలోని బాబు, జగన్ ప్రజా సమస్యల పరిష్కారానికి ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కార్మిక సిఐటియు, రైతు, కౌలు రైతు సంఘల నాయకులు కె ఆశీర్వాదం, కె ఝాన్సీ, జె ధర్మరాజు పాల్గొన్నారు.

ఇంకొల్లు : మండలంలోని వివిధ గ్రామాల్లో రైతు సమస్యలపై ప్రచార జాతా ఆదివారం నిర్వహించినట్లు రైతు సంఘం సీనియర్ నాయకులు కందిమల్ల రామ కోటేశ్వరరావు, బొగ్గవరపు శంకర్రావు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలు వ్యవసాయాన్ని మరింత దివాళా తీయించే విధంగా ఉన్నాయని తెలిపారు. రైతు వ్యతిరేక ప్రభుత్వ విధానాల్ని తిప్పకొట్టాలని అన్నారు. వ్యవసాయాన్ని కాపాడుకోవటానికి ఈనెల 26న సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో కార్మిక, కర్షక మహా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 15 నుంచి రైతు వ్యతిరేక విధానాలపై గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. యద్దనపూడి మండలం పూనూరు నుంచి బయలుదేరి నూతలపాడు మీదుగా వంకాయలపాడు, అడ్డరోడ్, దగ్గుబాడు, ఇంకొల్లు, గంగవరం, కొనికి, దుద్దుకూరు, పంగులూరు మండలంలోని చందలూరు గ్రామాల్లో జాతా పర్యటించినట్లు తెలిపారు. పొంగులూరు మండలంలోని బైటమంజులూరు, రాంకూరు, మార్టూరు మండలం కోళ్లపూడి, నాగండ్ల, సూదివారిపాలెం, ఎర్రపాడు గ్రామాల్లో ప్రచారం చేసినట్లు తెలిపారు. రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రచురించిన కరపత్రాలు గ్రామాల్లో పంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇంకొల్లు స్తూపం సెంటర్లో రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 26న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాకు రైతులతో పాటు కౌలు రైతులు, కార్మిక వర్గాలు హాజరు కావాలని కోరారు. రైతు సంఘం నాయకులు నార్నె సింగయ్య, సిఐటియు కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, మాదాల అంజయ్య, ఇంటూరి సుబ్బారావు, కొల్లూరి శ్రీనివాసరావు, కడియాల వెంకటనారాయణ, బండారుపల్లి సుబ్బారావు, కొల్లూరి హరిబాబు, షేక్ జిలాని పాల్గొన్నారు.

రైతు సమస్యలపై జాతా నిర్వహిస్తున్న రైతు నాయకులు

వన సమారాధనతో గ్రామాల్లో ఐక్యత

జనసేన నాయకులు కమతం సాంబశివరావు

ప్రజాశక్తి -రేపల్లె

కార్తీక వన సమారాధన ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు గ్రామాల్లో ఐకమత్యం పెంపొందుతుందని జనసేన నాయకులు కమతం సాంబశివరావు అన్నారు. మండలంలోని ఉప్పూడి సీతారామాంజనేయ స్వామి దేవాలయం నందు భవాని భజన భక్త బృందం నిర్వహించిన కార్తీక వన సమారాధనలో ఆయన పాల్గొన్నారు. తొలుత కమతం సాంబశివరావు, విజయకుమారి దంపతులు ఉసిరి చెట్టుకి పూజలు చేసిన అనంతరం అన్న సమారాధన ప్రారంభించారు. కార్తీక మాసంలో వన సమారాధన ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రామాల్లో ఐకమత్యం పెరుగుతుందన్నారు. గ్రామంలో ప్రతి వీధి నుండీ మహిళలు, చిన్నారులు, వృద్దులు తరలివచ్చి అన్న ప్రసాదం స్వీకరించారని అన్నారు. గత 24ఏళ్లుగా భవాని భజన భక్త బృందం ప్రతి ఏటా కార్తీక వన సమారాధన నిర్వహించడం అభినంద నీయమని అన్నారు. కార్యక్రమంలో దామెర్ల రాజారావు, దామెర్ల గంగాభవాని, యార్లగడ్డ శివకుమారి, పి వెంకట సుబ్బమ్మ, టి సునీత, దామెర్ల పద్మావతి, దామెర్ల రమాదేవి, యార్లగడ్డ భారతి, తోట పద్మజ, తోట కృష్ణకుమారి, ఎన్ నాగమల్లేశ్వరి, ఓడా విజయ, అల్లంశెట్టి శివ, తోట కార్తిక, కందుల బ్రహ్మచింతరాజు, సఫవత్ బాలాజీ నాయక్, కమతం పోతురాజు, బర్మా గంగాధర్ పాల్గొన్నారు.

వేటపాలెం : కొత్తపాలెం వెళ్లే రోడ్డులోని దత్త క్షేత్రంలో ఆదివారం కార్తీక మాస వన భోజన మహోత్సవం ఆదివారం నిర్వహించారు. గొల్లపూడి సీతారాం ఆధ్వర్యంలో వనభోజనం ఏర్పాటు చేశారు. గత 85ఏళ్లుగా వన భోజనాలు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ యిరుపని సాంబశివరావు పేర్కొన్నారు. క్షేత్ర అధ్యక్షులు ప్రత్తి వెంకటసుబ్బారావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు ఐకమత్యం పెంచుతాయని అన్నారు. కార్యక్రమంలో క్షేత్ర కన్వీనర్ ప్రమీల దేవి, విశ్రాంత ప్రిన్సిపాల్ నాగమాంబ, సత్రం మల్లేశ్వరరావు, ప్రోబస్ క్లబ్ అధ్యక్షులు పున్నయ్య, ఆర్యవైశ్య పెద్దలు శ్రీమన్నారాయణ, కొల్లూరు గోపాలరావు, నున్నా శివ ప్రసాదరావు, కరణం మురళీకృష్ణ, అక్కబాబు, డాక్టర్ బదరీ, మాణిక్యరావు, కాలేజ్ కరస్పాండెంట్ వాసుదేవ రావు, ఇందిర, భారతి, భార్గవి పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

హెల్ప్ స్వచ్ఛంద సంస్థ జిల్లా స్థాయి హెచ్ఐవి ఎయిడ్స్ సమీకృత వ్యూహం (దిషా) ఆధ్వర్యంలో డిసెంబర్ 1న అంతర్జాతీయ హెచ్ఐవి, ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ దేవస్థానం ఆవరణంలో దేవస్థాన సందర్శనకు వచ్చే భక్తులకు హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్మూలన అవగాహన స్టాల్ ఏర్పాటు చేసినట్లు హెల్ప్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ తెలిపారు. హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల హక్కులకు భంగం కలగకుండా వారి పట్ల వివక్షతను విడనాడి, వారి పట్ల ప్రేమ, ఆప్యాయత కలిగి ఉండాలని చెప్పారు. హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులకు కేంద్ర ప్రభుత్వ రూపొందించిన హెచ్ఐవి, ఎయి డ్స్ ప్రివెన్షన్, కంట్రోల్ యాక్ట్ 2017 చట్టంపై అవగా హన కలిగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న హెల్ప్ సంస్థ ప్రతినిధులు

2030 నాటికి రాష్ట్రంలో హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్మూలనే లక్ష్యంగా కృషి చేయాలని సింగరకొండ పంచాయతీ సెక్రటరీ ఎ చెన్నయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఔట్రిచ్ వర్కర్స్ కరుణ మల్లేశ్వరి, పిఈలు పార్వతి, శివ పార్వతి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

దత్తక్షేత్రం దర్శించుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

మంత్రి గొట్టిపాటికి పూర్ణకుంభంతో స్వాగతం

ప్రజాశక్తి - అద్దంకి

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కార్తీక మాసం సందర్భంగా అద్దంకిలోని శ్రీ ధన్వంతరి దత్త పాదుకా క్షేత్రంలో పూజలు చేశారు. ఆయనకు దేవస్థానం కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగంతం పలికారు. అనంతరం గాంధి బొమ్మ సెంటర్లోని నేతాజి, బాపుజి, పొట్టి శ్రీరాములు, కొణిజేటి రోశయ్య విగ్రహాలకు పూల మాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో దేవస్థాన కమెటీ సభ్యులు తమ్మన శ్రీనివాసరావు, ధర్మవరపు శ్రావణ్, మామిడి రాంబాబు, చామర్తి మల్లిఖార్జున, కురిచేటి చిన్ని, సందిరెడ్డి శ్రీనివాసరావు, చామర్తి వెంకటరావు, దత్త వాలంటీర్స్ ఆదినారాయణ, మాజేటి నాగేశ్వరరావు, దేసు కామేశ్వరరావు, చిన్ని శ్రీనివాసరవు, కాకాని అశోక్, చిన్న రాముడు, అత్తులూరి రమేష్, గుంటూరు విజయలక్ష్మీ, గుంటూరు మాధవరావు పాల్గొన్నారు.

సంతాన సాఫల్యంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నిఖిత

సంతాన సాఫల్యంపై అవగాహన

ప్రజాశక్తి - చీరాల

రోటరీ క్లబ్, గుంటూరు నోవా ఐవిఎఫ్ ఫెర్టిలిటీ ఆధ్వర్యంలో 'ఉచిత సంతాన సాఫల్య శిబిరం' ఆదివారం స్థానిక రోటరీ భవన్లో నిర్వహించారు. చీరాల పరిసర ప్రాంతాలు నుండి 36మంది సంతానం లేని భార్యా, భర్తలకు ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ పివి నిఖిత సంతాన సలహాలు, సూచనలు చేశారు. కృతిమంగా సంతానం కలిగే వైద్య పద్ధతి గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చందలూరి బాల వెంకటేశ్వరరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, వలివేటి మురళీకృష్ణ, శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ మూర్తి, పుల్లయ్య నాయుడు, డి హేమంత్ కుమార్, జివై ప్రసాద్, నక్కల సురేష్ బాబు, గుర్రం రాఘవరావు, డాక్టర్ బాబూరావు, హాస్పటల్ సిబ్బంది పర్వీన్, శివకృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలిస్తున్న డిఆర్ఒ జి గంగాధర్‌గౌడ్

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి - పర్చూరు

స్పెషల్ క్యాంపైన్లో భాగంగా బాపట్ల డిఆర్ఒ జి గంగాదర్ గౌడ్ పర్చూరులోని ఐదు పోలింగ్ కేంద్రాలను ఆదివారం పరిశీలించారు. స్థానిక తహశీల్దారు బ్రహ్మయ్యతో కలిసి 140, 141, 142, 143, 144 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అధికారులను ఓటరు లిస్టు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ఓటు నమోదు చేసుకోవాల్సిన వాళ్లు, అసలు ఓట్లు లేనివాళ్లు దరకాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ బి ప్రేమ్ కుమార్, బిఎల్ఒలు పాల్గొన్నారు.

వైద్య శిభిరానికి హాజరైన ప్రజలు

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - చీరాల

వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్రమం ఆవరణలో షుగరు వ్యాధికి ఉచిత వైద్య శిభిరం ఆదివారం నిర్వహించారు. వైద్య శిభిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 1209 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. నెల రోజులకు సరిపడు మందులు ఉచితంగా అందజేసినట్లు ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. శిభిరానికి హాజరైన వారందరికి అల్పాహారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేశారు. కేవలం మందులపై ఆధారపడవద్దని వైద్యులు చెప్పారు. రోజువారీ జీవన విధానం, ఆహారపు అలవాట్లు మార్చుకుంటే షుగర్ నియంత్రణలో ఉంచుకోవచ్చని సూచించారు. మానసిక ఆందోళన తగ్గించుకోవాలని చెప్పారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వ్యాయామం, నడక అలవాటు చేసుకోవాలని చెప్పారు. వైద్య శిభిరంలో డాక్టర్ ఎం రాజరాజేశ్వరి, డాక్టర్ కమలా రాజేశ్వరి, డాక్టర్ లలిత్ ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ ప్రకాష్. డాక్టర్ సుధాకర్ వైద్య పరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె కృష్ణారావు, సాయి ఫణికిషోర్, చందన, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, బసవరావు, కుమార్, ఎ సురేష్, మిత్ర ల్యాబ్ వలి, గోపాల్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థులు రోగులకు ఆహారం, తాగునీటి వసతులు, సహాయక ఏర్పాట్లు చేశారు.

నేడు సిపిఎం మండల మహాసభ

ప్రజాశక్తి - మేదరమెట్ల

కొరిసపాడు సిపిఎం మండల మహాసభ రావినూతలలోని సీతారాం ఏచూరి ప్రాంగణంలో సోమవారం ఉదయం 10 గంటలకు జరగనున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి ఎం ఆంజనేయులు తెలిపారు. సభకు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ మజుందార్, ఎన్ బాబురావు, రాయిని వినోద్ బాబు హాజరవుతున్నట్లు తెలిపారు. మండల ప్రజల సమస్యల పరిష్కారానికి చేపట్టనున్న ఆందోళన పోరాటాలపై చర్చ అనంతరం నూతన కమిటీ ఎన్నిక ఉంటుందని తెలిపారు.

ప్రజాశక్తి
7
సోమవారం 25 నవంబర్ 2024

కూలిన వెల్లటూరు ఛానల్ అక్విడాట్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నాలుగు మండలాలకు విస్తరించి పంట పొలాలకు సాగునీరు అందించే ప్రధాన కాలువైన వెల్లటూరు ఛానల్ ఆదివారం బిఎం డ్రైన్‌లో విరిగి పడిపోయింది. ఖరీఫ్ సీజన్ చివరి దశలో ఉండగా ఈ అక్విడాట్ విరిగి పోవడంతో దిగువ ప్రాంతాల పంట పొలాలకు సాగునీరు ప్రశ్నార్ధకంగా మారింది. బ్రిటిష్ కాలంలో బిఎం డ్రైన్‌పై నిర్మించిన ఈ అక్విడాట్ గత కొన్నేళ్ళ క్రితం పగుళ్ళ రాడంతో అధికారులు వాటికి తాత్కాలికంగా సిమెంటు పూసి మరమ్మత్తులు చేశారు. ఏరోజైనా అక్విడాటు విరిగిపోయే ప్రమాదం ఉందని తెలిసినప్పటికీ అధికారులు దీని పట్ల నిర్లక్ష్యం వహించారు. వెల్లటూరులో కృష్ణా పశ్చిమ బ్యాంక్ కెనాల్ నుండి ప్రారంభమైన ఈ ఛానల్ భట్టిప్రోలు, చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం మండలాల్లోని గ్రామాల్లో పంట పొలాలకు సాగునీరు అందిస్తోంది. నగరం, చెరుకుపల్లి, నిజాంపట్నం మండలాల్లో సాగు ఆలస్యం అవుతూ ఉంటుంది. దీని కారణంగా ప్రస్తుతం వరిపైరు లేత దశలో ఉండి పాలు పోసుకునే స్థాయిలో ఉండగా ఈ ఛానల్ అక్విడాట్ విరిగిపోవడంతో ఆ పొలాలకు సాగునీరు అందే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో ఆ ప్రాంత రైతుల్లో

విరిగిపోయిన వెల్లటూరు ఛానల్ అక్విడాట్

ఆందోళన నెలకొంది. సుమారు 50వేల ఎకరాలకుపైగా సాగునీరు అందించే ఈ కాలువ మరో నెల రోజుల వరకు దిగు ప్రాంతాలకు సాగునీరు విడుదల కావాల్సి ఉంది. ఇంతలోనే అక్విడాట్ విరిగిపోవడం రైతులు, అధికారుల్లో కలవరానికి గురి చేసింది. అక్విడాటి విరిగిపోయిన సమాచారం అందుకున్న సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు తక్షణ స్పందించి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రస్తుతం ఈ ఛానల్‌కు సమీప ప్రాంతాల్లోని మురుగునీటి కాలువలో ఉన్న నీటిని ఇంజన్ల ద్వారా ఛానల్‌కు తోడించి దిగు ప్రాంతాల పొలాలకు సాగునీటి సమస్య లేకుండా చేసేందుకు అధికారులు కసరతు చేస్తున్నట్లు తెలిసింది.

మినుము పంటకు నీరు ఎలా?

వెల్లటూరు ఛానల్ నుండి దిగుప్రాంతాల వరి పొలాలకు అధికారులు ఇంజన్ల ద్వారానైనా నీటిని తోడించి పంటను కాపాడే అవకాశాలు ఉన్నాయి. కానీ సెప్టెంబర్ నెలలో కురిసిన అధిక వర్షాలకు పూర్తిగా దెబ్బతిని కాళీ భూమిగా మారిన పంట పొలాల్లో రైతులు దుక్కులు దున్ని వెద పద్దతిలో మినుము పంట సాగు చేశారు. ఈ పంటకు 25నుండి 30 రోజుల్లోపు ఒకసారి ఆరుతడి నీటిని అందించాల్సి ఉంది. నీటిని అందించకపోతే దుక్కు దున్ని సాగుచేసిన మినుము పైరు ఎండలకు భూమిలో తేమ మొక్కకు అందక ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువ నీరు సకాలంలో విడుదలైతే రబీకి సాగు చేసిన అపరాల పంటలకు ఆరుతడి అందించేందుకు అవకాశం ఉంది. కానీ అక్విడాటు విరిగిపోవడం వలన రబిలో రైతులు సాగు చేసే అపరాలతోపాటు జొన్న, మొక్కజొన్న పంటలకు కూడా నీరు అవసరం ఉంది. వీటికి ఏ విధంగా నీరు అందుతుందోనని వాపోతున్నారు. దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉంది.

మెడికల్ షాపును ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి

మెడికల్ షాపు ప్రారంభం

ప్రజాశక్తి - మేదరమెట్ల

మేదరమెట్లలోని తమ్మవరం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన భాను మెడికల్ షాపును మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం ప్రారంభించారు. ఆయన వెంట ఉమ్మడి ప్రకాశం తెలుగుదేశం ఉపాధ్యక్షులు మన్నే రామారావు, వైద్యులు డి కోదండరామిరెడ్డి ఉన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - వేమూరు

ఆనందబాబు

రైతుకు అండగా, భరోసాగా ఉండాలన్నది ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసన సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. అందులో భాగంగాఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతుల నుండి నేరుగా దళారుల ప్రమేయం లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలోని జంపనిలో 25న సోమవారం ప్రారంభిచనున్నట్లు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి - వేటపాలెం

ఉమ్మటి వేణుగోపాలరావు

సాంఘిక శాస్త్రాన్ని సమున్నత శాస్త్రంగా అభివృద్ధి చేయటానికై ఆంధ్ర ప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్ ఫోరం (ఎపిఎస్-ఎస్‌టిఎఫ్) 2017లో ఏర్పడింది. ప్రతి ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సాంఘిక శాస్త్ర సబ్జెక్టులో ఉత్తమ సేవలు అందించిన 26 జిల్లాల్లోని ఉపాధ్యాయులకు స్టేట్ బెస్ట్ సోషల్ స్టడీస్ టీచర్ అవార్డును ప్రదానం చేసి సత్కరిస్తున్నారు. ఈ సంవత్సరం ఎపిఎస్ఎస్‌టిఎఫ్ రాష్ట్ర కార్యవర్గం బాపట్ల జిల్లా నుండి పందిళ్లపల్లిలో జెడ్‌పి హైస్కూలు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఎపిఎస్ఎస్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమ్మిటి వేణుగోపాలరావును స్టేట్ బెస్ట్ సోషల్ టీచర్‌గా ఎంపిక చేశారు. విజయవాడలో ఆదివారం జరిగిన సభలో అవార్డుతో పాటు శాలువా, మెమెంటో, ప్రశంసా పత్రం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పందిళ్లపల్లి హైస్కూలు హెచ్ఎం, ఎస్ఎంసి ఛైర్మన్ చెరుకూరి రాంబాబు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, జిల్లాలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పంగులూరు

పంగులూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం 2గంటల నుండి 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఈ గోరంట్ల అనిల్ కుమార్ తెలిపారు. సబ్ స్టేషన్ విస్తరణ పనులు జరుగుతున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

విద్య ద్వారానే సమాజ శ్రేయస్సు

ప్రజాశక్తి - బాపట్ల

చదువు ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమౌతుందని మాజీ శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. బాపట్ల, సూర్యలంక మార్గంలో జేడీ మామిడి తోటలో ఆదివారం జరిగిన కాపు వన సమారాధనలో మాట్లాడారు. విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 465 మంది విద్యార్థులకు ఆయన రూ.20లక్షలు విద్యా పురస్కారాలు అందజేశారు. వితంతు, ఒంటరి కాపు మహిళల ఆర్థిక చేయూతకు 20 కుట్టు మిషన్లు, గ్రైండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వారి చేయూతకు ఔత్సాహికులు ముందుకు రావాలని అన్నారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఏనుగుల చైతన్య మురళి, డాక్టర్ ఎంఎం భాస్కరరావు, డాక్టర్ అవంతి, ఇమ్మడిశెట్టి మారుతి ప్రసాద్, శంకరశెట్టి కొండలరావు, మారిశెట్టి రాజ్యలక్ష్మి, కె జగదీష్, విన్నకోట నారాయణరావు, హనుమంతరావు నాయుడు, నరాలశెట్టి ప్రకాశరావు, జనసేన నాయకులు నామన శివన్నారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు విన్నకోట సత్యప్రసాద్, వివేకా సర్వీస్ సొసైటి కార్యదర్శి అంబటి మురళీ కృష్ణ,

విద్యార్థికి ప్రశంసా పత్రం అందిస్తున్న సతీష్ ప్రభాకర్

ఎంపిటిసి తాండ్ర సాంబశివరావు, సర్పంచ్ గుర్రపుశాల విజయలక్ష్మి, కాపు సేవా సంఘం అధ్యక్షుడు ఇక్కుర్తి శ్రీనివాసరావు, పర్వతారెడ్డి భాస్కరరావు, ఇమ్మడిశెట్టి లక్ష్మణరావు, ఇసపగోళ్ళ రంగారావు, లక్కాకుల వెంకటరావు, మరిశెట్టి రాఘవరావు, తోట రామాంజనేయులు, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, కోటికలపూడి సురేష్, భీమా కోటేశ్వర రావు, తులసి సాయిదాసు, పాలెం సుబ్బారావు, తోట బాబీ, కళ్యాణం బాబ్జి, ఆడిటర్ చావల సుబ్రమణ్యం, శీలం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం సికింద్రాబాద్‌లోని సంజీవయ్య పార్కులో ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశారు. కార్తీక మాసం సందర్భంగా బిఎఫ్ఎ సభ్యులు వన సమారాధన నిర్వహించారు. ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన నాటి నుండి గ్రామంలో అనేక సేవ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. బిఎఫ్ఎ సభ్యులు అధిక శాతం హైదరాబాదులో ఉండటం వలన భట్టిప్రోలులో ఉన్న మరి కొంత మంది సభ్యులు కూడా అక్కడకు వెళ్లే ఏర్పాటు చేసుకున్నట్లు సభ్యులు, విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో బిఎఫ్ఎ

ఆత్మీయ కలయికలో పాల్గొన్న బిఎఫ్ఎ సభ్యులు

అధ్యక్షులు బివి గోపీనాథ్, కార్యదర్శి కొన్నిపాటి సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ బులిశెట్టి జయబాబు, ఈసీ సభ్యులు దొంతు ఆదినారాయణ, పసుపులేటి శివరాం ప్రసాద్, కోనా రవికుమార్, సారథి, మాచర్ల వెంకటేశ్వరరావు, వంగర రాంప్రసాద్ పాల్గొన్నారు.

పర్యాటకులతో సూర్యలంక బీచ్ కిట కిట

ప్రజాశక్తి - బాపట్ల

సూర్యలంక సముద్రతీరం పర్యాటకులతో జనసంద్రమైంది. కార్తీక మాసం ఆదివారం సెలవు కావడంతో పర్యాటకులు పోటెత్తారు. సూర్యలంక బీచ్‌లో సుమారు రెండు లక్షల మందికి సముద్ర స్నానాలు ఆచరించినట్లు పోలీసులు అంచనా వేశారు. బీచ్‌కు విచ్చేసిన పర్యాటకులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా బాపట్ల రూరల్ సిఐ గంగాధరరావు ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. బీచ్‌లో ప్రమాదాల నివారణకు గట్టి భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్తీక

బీచ్‌లో సముద్ర స్నానాలు చేస్తున్న పర్యాటకులు

పౌర్ణమికి సైతం ఇంత పెద్ద సంఖ్యలో రాలేదని తెలిపారు. ఊహించని రీతిలో పర్యాటకులు వచ్చారని తెలిపారు.

ప్రసన్న కుమార్‌కు నివాళులర్పిస్తున్న ఆనందబాబు

టిడిపి కార్యకర్త మృతి

ప్రజాశక్తి - వేమూరు

చుండూరు మండలం దుండిపాలెం గ్రామం తెలుగుదేశం సీనియర్ నాయకులు వట్టిప్రోలు మోహనరావు కుమారుడు వట్టిప్రోలు ప్రసన్న కుమార్ (37) ఆదివారం ప్రమాదవశాత్తు గోడమీద నుండి పడిపోయి మృతి చెందాడు. మృతదేహానికి శాసన సభ్యులు నక్కా ఆనందబాబు పూల మాల వేసి నివాళులు అర్పించారు. సంతాపం తెలిపారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మద్యం అక్రమంగా అమ్మితే చర్యలు

ప్రజాశక్తి - చీరాల

మద్యం అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. డిప్యూటీ కమిషనర్ (ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరిoడెంట్ ఆదేశాల మేరకు సిఐ పి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ బి శ్రీహరి తన సిబ్బందితో

వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

దాడులు నిర్వహించారు. జండ్రపేటలో పివి సుబ్బారావు కాలనీ దగ్గర వివిధ ప్రదేశాల్లో దాడులు చేశారు. ఈ దాడుల్లో జండ్రపేటకు చెందిన కామంచి నాగరాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వద్ద 12మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరులో ఆదివారం పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.14300 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఎం పట్టాభి రామయ్య తెలిపారు. ఎక్కడైనా పేకాట, కోడి పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదుపులోకి తీసుకున్న వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో వివాదాస్పదమైన ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి పేకాట, కోడి పందాలు వంటి జూదం ఆడితే 9121102168 నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

సాగు సాగేనా..?

- మళ్లీ పొంచిఉన్న వాన గండం
- ఆందోళనలో రైతులు

రైతులు సాగు చేసిన పొగాకు

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

రబీసీజన్‌లో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. సీజన్ ప్రారంభమై రెండు నెలలు దాటిపోయింది. ఇప్పటికీ పూర్తిస్థాయిలో పంటలు సాగు కాలేదు. ఇటీవల తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు పొలాలు నీటమునిగాయి. పొలాల్లో తడి ఆరడం ఆలస్యమైంది. ఇటీవల దుక్కులు దున్ని బలం మందులు ఎదపెట్టారు. పంటల సాగుకు సిద్ధమయ్యారు. ఈపాటికే కొందరు రైతులు పొగాకు, మినుము, మిర్చి తదితర పంటలు సాగు చేశారు. మండలంలో ప్రతి ఏడాది 9 వేల హెక్టార్లో శనగ పంట సాగు చేస్తారు. ఈఏడాది శనగ సాగు విస్తీర్ణం తగ్గింది. రైతులు పొగాకు పంటపై మొగ్గు చూపారు. మిర్చి సాగు విస్తీర్ణం కూడ తగ్గింది. శనగ, పొగాకు పంటల సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో అల్పపీనడం ప్రభావంతో ఈనెల 26 నుంచి వర్షాలు పడే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది. దీంతో పంటలు సాగు చేయలావద్దా అని రైతులు ఆలోచనలో పడ్డారు. పంటలు సాగు చేస్తే వర్షం పడితే నష్టపోవాల్సి వస్తుందని, పంటలు సాగు చేయకపోతే భూముల్లో తేమ ఆరిపోతుందని, ఈ క్రమంలో ఏమి చేయాలో అర్థకం కాక రైతులు తలలు పట్టుకుంటున్నారు. ఏమి చేయాలో అర్థం కాక లబోదిబో మంటులున్నారు. ఇప్పుడు వర్షాలు పడితే మరో నెలరోజులు పాటు పొలాలు ఆరుదలకు రాక రబీ సాగు ఆలస్యం అవుతుందని, ఫలితంగా దిగుబడులు కూడా తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

26న మహాధర్నాను జయప్రదం చేయాలి

సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగరావు

మాట్లాడుతున్న చుండూరి రంగరావు

ప్రజాశక్తి- ఒంగోలుకలెక్టరేట్

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక కర్షక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 26న ఒంగోలు కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న మహాధర్నాను సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు కోరారు. కార్మిక, కర్షక, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఒంగోలులోని ఎన్‌బిజి భవన్‌లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ వ్యవసాయ పంటలకు మద్దతు ధరలు లేక ప్రతి యేటా సుమారు మూడులక్షల కోట్ల మేర రైతులు నష్టపోతున్నట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ ఎంఎస్.స్వామినాథన్ రైతు కమిషన్ సిఫార్సు చేసిన విధంగా సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి చట్టబద్ధ, ఎంఎస్‌పి ప్రకటించాలన్నారు. ప్రకతి వైపరీత్యాల కారణంగా ధరల పతనం, రుణభారం కారణంగా 1.50 లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఓ పర్యాయం పంట రుణాల బకాయిలను మాఫీ చేయాలన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకై కేరళ తరహాలో రైతురుణ ఉపశమను చట్టం పార్లమెంట్లో ఆమోదించి అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలన్నారు. రైతులు. వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.10,000 పెన్షను సౌకర్యం వర్తింప జేయాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు , సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు ,రైతు సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు జుజ్జూరి జయంతిబాబు ,రైతు సంఘం జిల్లా కార్యదర్శి కుర్రా వీరారెడ్డి , ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కోనూరు వెంకటేశ్వర్లు ,ఐఎఫ్‌టియు నాయకుడు చొప్పర జాలన్న పాల్గొన్నారు.

ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా ఈనెల 26న దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిర్వహిస్తున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ రైతు కూలీ సంఘం, ఐఎఫ్‌టియు (న్యూ) ఆధ్వర్యంలో ఒంగోలులోని ఏమని పాలెం తరిమెల నాగిరెడ్డి భవన్ వద్ద నుంచి హెడ్ పోస్ట్ ఆఫీస్, చర్చి సెంటర్, కలెక్టర్ ఆఫీస్, అంబేద్కర్ బొమ్మ మీదుగా హైదరి క్లబ్ వరకూ ఆదివారం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్.లలిత కుమారి మాట్లాడుతూ డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. పంటలకు కనీసం మద్దతు ధర చట్టాన్ని చేయాలన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని, నిర్వాసితులకు పునరావాసం పరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ పరిటాల కోటేశ్వరరావు, జి. వెంకట్రావు, కె. కోటేశ్వరరావు, ఏఐఎఫ్‌టియు న్యూ నాయకులు కామ్రేడ్ ఇండ్ల విజయ సారథి, వార్త కోట సుబ్బారావు, పరిటాల సుబ్బారావు, స్త్రీ విముక్తి సంఘటన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ పోకూరి శాంతకుమారి, దాసరి రేణుక పాల్గొన్నారు.

ఏరులై పారుతున్న మద్యం

- గ్రామగ్రామాన బెల్ట్ షాపులు
- తాగి తూలుతున్న యువత
- పట్టించుకోని అధికారులు

మద్యం దుకాణం వద్ద బారులు తీరిన జనం

ప్రజాశక్తి-మద్దిపాడు

కొన్ని గ్రామాల్లో తాగేందుకు కూడా గుక్కెడు నీళ్లు కూడా దొరకడం లేదు. మద్యం మాత్రం ఏరులై పారుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఏ గ్రామాల్లో చూసినా అంగట్లో సరుకుల్లా మద్యం దొరుకుతోంది. పగలు,రేయి తేడా అనే తేడా లేకుండా మద్యం విక్రయిస్తున్నారు. సిఎం చంద్రబాబు నాయుడు, జిల్లా స్థాయి అధికారులు గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహించరాదని ఆదేశాలు జారీ చేశారు. ఆ ఉత్తర్వులు ఎక్కడా అమలు కావడం లేదు. మండలపరిధిలోని ఏడుగుండ్లపాడు, మద్దిపాడు, లింగంగుంట, పెద్దకొత్తపల్లి, దొడ్డవరప్పాడు, సీతారామపురం, నంది పాడు, బసవన్నపాలెం, ఇనమన మెళ్లూరు, వెల్లంపల్లి, కొలచనకోట, మల్లవరం, దొడ్డవరం, అన్నంగి, బూరేపల్లి, గుండ్లాపల్లి, ఘడియాపూడి, గార్లపాడు, కీర్తిపాడు, గాజులపాలెం, నాగన్నపాలెం, నేలటూరు కలిపి మొత్తం 22 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మండలంలో లైసెన్స్ కలిగిన మద్యం షాపులు మూడు మాత్రమే ఉన్నాయి. అయితే ప్రతి గ్రామంలో బెల్ట్‌షాప్ నడుస్తోంది. ఒక్కో గ్రామంలో అయితే రెండు,మూడు షాపులు ఉన్నాయి. మందుబాబులు పెద్ద దూరం వెళ్లే పని లేకుండానే గ్రామాల్లోనే వారికి మద్యం దొరుకుతుండటంతో తాగే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. యువత కూడా మద్యానికి బానిసలు అవుతున్నారు. ఒకప్పుడు మందు మానేసిన వారిసైతం గ్రామాల్లో మద్యం దొరకుతుండటంతో మళ్లి తాగడం మొదలు పెట్టారు. ఇదే అదనుగా తీసుకొని మద్యం విక్రయదారులు ఒక్కొక్క క్వాటర్ బాటిల్‌పై రూ.50 అదనంగా వసూలు చేస్తున్నారు. గ్రామాల్లో పెద్ద మద్యం అమ్మకాలు జరుగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో చీమ చిటుక్కుమన్నా పోలీసులకు తెలుస్తోంది. అక్రమంగా మద్యం విక్రయిస్తున్నా వారు కూడా పట్టించుకోవడం లేదు. ఒకటి,రెండు చోట్ల దాడులు నిర్వహించి అక్రమ మద్యం అమ్మకాలను అడ్డుకున్నామంటూ చేతులు దులుపేసుకుంటున్నారు. గతంలో ఒకరు లేదా ఇద్దరు మాత్రమే చాటుమాటుగా మద్యం అమ్మేవాళ్లు. ఇప్పుడు దానికి పూర్తి భిన్నంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

గ్రామాల్లో పెరగనున్న బెల్ట్ షాపులు

ప్రస్తుతం ప్రతి గ్రామంలోనూ బెల్ట్ షాపులు మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తున్నాయి. కొద్దిరోజులు ఆగితే నాయకుడుకో బెల్ట్‌షాప్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. పార్టీ అధికారంలోకి రావడానికి తాము కష్టపడ్డామని, తమ సంగతి ఏమిటి అన్ని ప్రశ్నిస్తున్నారు. ఒక్కో గ్రామంలో ఎంతమంది నాయకులు ఉంటారో వారందరూ బెల్ట్‌షాపులు ఏర్పాటు చేసుకోవడానికి సిద్ధం అవుతున్నట్లు సమాచారం. ఈ పాటికే కొందరు నాయకులు తమ గ్రామాల్లో బెల్ట్‌షాపులు ఏర్పాటు చేసి విచ్చల విడిగా మద్యం విక్రయిస్తున్నారు. కొత్తగా దుకాణాలు ఏర్పాటు చేస్తే మద్యం ఏరులైపారే అవకాశం ఉంది.

'సూర్యఘర్'తో ప్రయోజనం

- విద్యుత్ బిల్లు తగ్గుదల
- ఆర్థికంగా ప్రయోజనం
- విద్యుత్ శాఖ ఎస్ఇ ఆంజనేయులు

ముఖాముఖి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

విద్యుత్ వినియోగదారులు సూర్యఘర్ యోజన పథకాన్ని వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ ఎఇ జి. ఆంజనేయులు తెలిపారు. సూర్యఘర్ యోజన పథకం ద్వారా విద్యుత్ ఆదాతో పాటు లబ్ధిదారులకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందన్నారు.ఈ పథకం గురించి అవగాహన కల్పించి ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకునే చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో చేపట్టిన విద్యుత్ పొదుపు, సూర్యఘర్ రిజిస్ట్రేషన్లు తదితర అంశాలపై చేపట్టిన చర్యలు గురించి ఆయన ప్రజాశక్తి ముఖాముఖిలో వివరించారు. అవన్నీ ఆయన మాటాల్లోనే...

సోలార్ పలకల ద్వారా విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇంటి పైకప్పులపై సోరాల్ ఫలకాలు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ ఆదా అవుతుంది. సబ్సిడీ కూడా వస్తుంది. ఈ పథకం ఈ ఆర్థిక సంవత్సరం నుంచి నాలుగేళ్ళపాటు అందుబాటులో ఉంటుంది. కేంద్రం ఉచిత విద్యుత్ పథకం కింద రాయితీ ప్రకటించింది. గృహా వినియోగదారుకు మాత్రమే సూర్యఘర్ యోజన పథకం వర్తిస్తుంది. ఈ పథకం ద్వారా కిలోవాట్ సామర్థ్యానికి రూ. 30 వేల సబ్సిడీ వస్తుంది. రెండు కిలోవాట్లకు రూ. 60 వేలు, మూడు 3 కిలోవాట్లు లేదా అంతకంటే ఎక్కువ ఉంటే గరిష్టంగా రూ. 78 వేలు రాయితీ అందుతుంది. సోలార్ పలకలు ఏర్పాటు చేసుకొనేందుఉ ఒక్కొక్కరికి రూ. 1.45 లక్షలు ఖర్చవుతుందని అంచనా. అందులో సగం వరకు రాయితీ వస్తుంది. ఈ స్కీంలో భాగంగా ఇంటిపై ఏర్పాటు చేసుకునే సోలార్ సిస్టమ్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో మొదటి 300 యూనిట్లు లబ్ధిదారులు ఉచితంగా వినియోగించుకోవచ్చు. సూర్యఘర్ కోసం రిజిస్టర్ చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే సోలార్ పలకలు ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్ సిబ్బంది, సోలార్ కాంట్రాక్టర్లు ప్రతి గ్రామాన్ని సందర్శించి ఈ పథకం గురించి అవగాహన కల్పిస్తున్నారు. సూర్యఘర్ యోజన పథకం అమలు కోసం నోడల్ అధికారిని కూడా ప్రత్యేకంగా నియమించారు.

విద్యుత్ పొదుపుపై విస్తృత ప్రచారం

విద్యుత్ పొదుపు ఆవశ్యకతపై ప్రజలపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టారు. అవసరం ఉన్న మేరకు మాత్రమే విద్యుత్‌ను వినియోగించాలి. ఎల్ఇడి బల్బుల వినియోగం వల్ల విద్యుత్ ఆదా అవుతుంది. అందుకే ఎల్ఇడి బల్బుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నారు. గృహాల్లో వీలైనంత వరకూ విద్యుత్‌ను ఆదా చేసే స్టార్‌రేటెడ్ ఉపకరణాలను ఉపయోగించాలి. భవిష్యత్ తరాల కోసం, భావితరాల భద్రత కోసం విద్యుత్‌ను పొదుపుగా వినయోగించుకోవాలి. ఈ అంశాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఫ్యాన్లు, ఫ్రిజ్, టీవీ, కంప్యూటర్లు, ఎసిలు, ఓవెన్లు, ఎలక్ట్రిక్ కుక్కర్ల వినియోగం వల్ల విద్యుత్ బిల్లులు అధికంగా వస్తాయి. వాటిని వినియోగించేప్పుడు పొదుపు చిట్కాలను పాటించాలి. పగటిపూట వీలైనంత సమయం విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలి. రాత్రి సమయంలో సాధ్యమైనంత త్వరలో దినచర్యలను ముగించుకుని విద్యుత్ విద్యుత్ తగించుకోఎలి. అవసరం లేన్నప్పుడు లైట్లు, ఫ్యాన్లుల తప్పనిసరిగా ఆపివేయాలి.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

బాపట్ల జిల్లా కొత్తగా ఏర్పాటు చేశారు. జిల్లా కార్యాలయం ఏర్పాటు, జిల్లా అధికారుల సర్దుబాటు జరగాల్సి ఉంది. త్వరలోనే జిల్లా కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఉన్న సిబ్బంది తోనే మెరుగైన విద్యుత్ సరఫరా అందిస్తున్నాం. మెరుగైన విద్యుత్ సరఫరా కోసం నూతన ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్స్, విద్యుత్ లైన్ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపారు. జిల్లాలో 104 సబ్‌స్టేషన్ల ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతుంది. జిల్లాలో 4.93 లక్షల సాధారణ విద్యుత్ సర్వీసులు ఉన్నాయి. కమర్షియల్ సర్వీసులు 47,725, పరిశ్రమలకు సంబందించిన సర్వీసులు 1,934, మందిరాలు, మసీదులు, చర్చిలకు సంబంధించివి 9,266 సర్వీసులు ఉన్నాయి. ఆక్వా పరిశ్రమలో 3,264 సర్వీసులు, వ్యవసాయ రంగ సర్వీసులు 37,627 ఉన్నాయి. వ్యవసాయం, ఆక్వా రంగాలకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకున్నాం.